మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

శనివారం 5 అక్టోబరు 2024 పేజీలు 8

- జర్నలిస్టులకు ఝలక్
- కోట్లు పెట్టి కొన్నానంటూ ప్రచారం
- స్థలం మాదేనంటూ మురిపెం
- అడుగు పెట్టొద్దంటూ కలెక్టర్ దేశం


కలెక్టర్‌తో మాట్లాడుతున్న విలేఖరులు

# 4 కోట్లు ఎకరాలు నగుబాట్లు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలంటూ దశాబ్దకాలంగా కొనసాగిస్తువచ్చిన ఆశలకు అడియాశలయ్యాయి. నాలుగు కోట్లు... నాలుగు ఎకరాలు... వచ్చే పండగకు ఇండ్ల స్థలాలు, ఇండ్లు నిర్మిస్తామంటూగత ఎమ్మెల్యే ఊరిస్తూ వచ్చారు. ఇదే క్రమంలో ఈ విషయం కూడా బహుళ ప్రచారం పొందిందికూడా. జర్నలిస్టులు సైతం ఇదినాది ఇదినీది అంటూ హంగామా చేశారు. హద్దులు గీసుకున్న స్థలీలు మీవికావు కాలు పెట్టవద్దంటూ ఇటీవల జిల్లా కలెక్టర్ తేల్చి చెప్పడంతో ఎంతోకాలంగా ప్లాట్ల విషయంలో జర్నలిస్టుల్లో కొనసాగుతున్న ఆశలపై నీళ్లు చల్లినట్లు అయింది.

**హామీకే పరిమితం..** నాగర్‌కర్నూల్ పట్టణంలోని జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇస్తామంటూ గత ఎమ్మెల్యే ప్రతి ఎన్నికల ముందు హామీ ఇస్తూ వచ్చారు. స్థలం మీరు చూసుకోండి అంటూ చెప్పడంతో కొంతకాలం గడిపారు. ఆ తర్వాత నాగర్‌కర్నూల్ పట్టణంలో కొత్త గా ఏర్పాటయిన మెడికల్ కళాశాలకు ఉయ్యాలవాడ సమీపంలో ఎంతోకాలం క్రితం కెటాయించిన అసైన్డ్ భూమిని కొంత డబ్బు ఇచ్చి వారిచే భూమిపై హక్కును వదులు కుంటున్నట్లు లేఖలు ఇప్పించి ప్రభుత్వానికి స్వాదీనం చేశారు. అందులో ఓ నాలుగు ఎకరాల స్థలం జర్నలిస్టు ఇండ్ల స్థలాలకే నంటూ ఊరించారు.

**అట్టహాసంగా శంకు స్థాపనలు..** జర్నలిస్టులకు ఇచ్చేశామంటూ చెప్పిన నాలుగు ఎకరాల స్థలంలో కొన్ని గుంటల భూమిని జర్నలిస్టుల కమ్యూనిటీ హాల్‌కు కెటాయిస్తూ గత కలెక్టర్ ఓ ప్రొసీడింగ్ ఇచ్చారు. వెంటనే ఓ జర్నలిస్టు సంఘం మహాసభలు నిర్వహంచే క్రమంలో గతంలో ఉండిన ప్రెస్ అకాడమీ చైర్మన్‌తో అట్టహాసంగా భూమి పూజ కూడా చేయించారు. తాంబూలాలిచ్చాం తన్నుకు చావండి అంటూ గత ఎమ్మెల్యే చెప్పడం హౌసింగ్ సొసైటీ ఏర్పాటు చేసుకున్న జర్నలిస్టులు ప్లానింగ్, ప్లాటింగ్, పంపిణి కార్యక్రమం కాగితాలపై పూర్తిచేశారు. ఐతే మెడికల్ కళాశాలకు దళితుల అసైన్డ్ భూమి సేకరించడం చట్ట పరిధిలో భూసే కరణ జరగలేదని ప్రభుత్వ పరంగా నష్టపరిహారం అందలేదంటూ భూనిర్వాసితులు అఖిల పక్షం ఆద్వర్యంలో ఆందోళన నిర్వహించారు. కలెక్టర్ కార్యాలయం ముందు భారీ ఎత్తున ధర్నా కూడా నిర్వహించారు. ఈ క్రమంలో ప్రసంగిం చిన కొన్ని సంఘాల, పార్టీల నేతలు గత ఎమ్మెల్యే, ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శిం చారు. ఇదే క్రమంలో జర్నలిస్టులు సైతం ప్లాట్లకోసంఅమ్ముడు పోయారంటూ బహిరం గంగా దూషణల పర్వంకొనసాగించారు.




**అపఖ్యాతి దూషణలే మిగిలాయి..** శాసనసభ, స్థానిక సంస్థల ఎన్నికలు ఇలా ఏ ఎన్నికలు వచ్చినా ఇండ్ల స్థలాలు ఇవిగో అవిగో అంటూ ఊరిస్తూ రాబోయే సంక్రాంతి, దసరా, దీపావళి అంటూ గత ఎమ్మెల్యే ఆశల పల్లకిలో జర్నలిస్టులను ఊరేగిస్తూ తనచుట్టూ తిప్పుకున్నారు. ఇక జర్నలిస్టులు సైతం హౌసింగ్ సొసైటీ ఆద్వర్యంలో ప్లాట్ల విభజన చేసి కెటాయింపులు కూడా పూర్తి చేసుకున్న క్రమంలో తాను మళ్లీ గెలిచి మంత్రినయి స్థలాలు ఏంటి ఏకంగా ఇండ్లే కట్టిస్తానంటూ ప్రక్రియకు బ్రేక్ వేశారు. ఎన్నికలుముగిసాయి కొత్త ప్రభుత్వం రావడం ఆ నాలుగు ఎకరాల స్థలం సైతం మెడికల్ కళాశాల


జర్నలిస్ట్ కమ్యూనిటీ హాల్‌కు భూమి పూజ చేస్తున్న నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి, మాజీ ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు (ఫైల్)

మిగతా 2లో

## మత్స్యకారుల ఆర్థికాభివృద్దే లక్ష్యం

### : జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్



**గద్వాలప్రతినిధి, మేజర్ న్యూస్:** మత్స్యకారుల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపల పెంపకానికి ప్రోత్సహిస్తోందని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సంగాల చెరువు నందు గద్వాల్ శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్‌రెడ్డితో కలిసి చేప పిల్లలను రిజర్వాయర్‌లో వదిలారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుత మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి కోసం చేప పిల్లలను చెరువులలో వదలడం జరిగిందని తెలిపారు. మొత్తం 65,400 చేప పిల్లలను వదలడం జరిగిందని, ఈ చేప పిల్లలలో కట్లు, బొచ్చు, శీలావతి, మృగలు వంటి నాలుగు రకాల చేపలు ఉన్నాయని తెలిపారు. గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ, మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలని ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమ అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం వంద శాతం రాయితీ పై మత్స్య కారులకు చేపపిల్లలను సరఫరా చేసిందన్నారు. ఇతర రాష్ట్రాలతో పోల్చితే, మన రాష్ట్రంలో నదులు మరియు సముద్రాల శాతం తక్కువగా ఉన్నప్పటికీ, ప్రభుత్వం ఉన్న నీటి వనరులను సమర్ధంగా ఉపయోగించుకొని చేపల పెంపకాన్ని ప్రోత్సహిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ డిప్యూటీ డైరెక్టర్ సుజాత, అసిస్టెంట్ డైరెక్టర్ షకీలా భాను, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్లు చేపట్టే సేవా కార్యక్రమాలు అభినందనియం

- బ్యాంకులోన్లు అందించేందుకు పూర్తిస్థాయిలో సహకారం అందిస్తా
- వనపర్తి ఎమ్మెల్యే తూడిమేఘారెడ్డి



వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్: వనపర్తి నియోజకవర్గపరిధిలో ఉండే ఫోటోగ్రాఫర్ల అసోసియేషన్ తరపున చేపట్టే సేవాకార్యక్రమాలు అభినందనీయమని ఫోటోగ్రాఫర్ల అభ్యున్నతికి తాను ఎల్లవేళలా సహకరిస్తానని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్రికెట్ పోటీలను ఎమ్మెల్యే శుక్రవారం ప్రారంభించారు. ఫోటోగ్రాఫర్లందరూ వారి ఫోటో స్టూడియోలకు ఇన్సూరెన్స్ చేసుకుని ఉండాలని దాంతో ఏదైనా ప్రమాదం సంభవించిన కుటుంబాలకు ఇబ్బంది ఉండదని ఆయన సూచించారు ఆర్థిక పరిస్థితులతో ఇబ్బందులు ఎదుర్కొనే ఫోటోగ్రాఫర్లలో అవసరం ఉన్నవారికి బ్యాంకు రుణాలు సైతం మంజూరు చేయించేందుకు తనువంతులు సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే ఫోటోగ్రాఫర్లకు భరోసా కల్పించారు వనపర్తి నియోజకవర్గపరిధిలోని ఫోటోగ్రాఫర్ లందరికీ కావలసిన కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు కావలసిన స్థలాన్ని సైతం సమకూర్చేందుకు ప్రయత్నిస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఫోటోగ్రాఫర్ల అసోసియేషన్

మిగతా 2లో

## బ్రహ్మచారిని దేవిగా జోగులాంబ



**అలంపూర్ మేజర్ న్యూస్:** అష్టదశ శక్తి పీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి అమ్మవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా అలంపూర్ పుణ్యక్షేత్రంలో జరుగుతున్నాయి. రెండవ రోజు జోగులాంబ దేవి బ్రహ్మచారిని దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. జోగులాంబ దేవి తొమ్మిది రోజులపాటు వివిధ రూపాలలో భక్తులకు దర్శనం ఇవ్వడం జరుగుతుంది. శుక్రవారం బ్రహ్మచారిని దేవి రూపంలో భక్తులకు దర్శనం ఇవ్వడంతో భక్తులు అమ్మవారిని దర్శించుకుని రాము అనుకున్న కోరికలు తీర్చాలని భక్తులు కోరిక. శుక్రవారం వివిధ దూర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో కర్లు వచ్చారు. తెలంగాణ కర్ణాటక ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల నుండి వేలాది మంది భక్తులు నవరాత్రులలో అమ్మవారికి మొక్కుకున్న మొక్కులను తీర్చుకోవాలని భక్తులు తమ కోరికలను సమర్పించారు. జోగులాంబ దేవి అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన పూజలు చండీహోమాలు భక్తులు ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. భక్తులపై సిబ్బంది ప్రతాపం ఏమిటి... ఆలయ ఈవోను ప్రశ్నించిన ఓ భక్తుడు... జోగులాంబ దేవి అమ్మవారి ఆలయంలో భక్తులు దర్శనానికి వస్తే ఆలయంలో పనిచేసే ఓ మహిళా సిబ్బంది దౌర్జన్యంగా చిన్నపిల్లలపై ప్రతాపం చూపించడం ఏమిటని శుక్రవారం రోజు ఆలయ ఈవో పురేందర్ కుమార్ ను ఓ భక్తుడు ప్రశ్నించాడు. అమ్మవారి ఆలయానికి భక్తులు వస్తుంటారని వారిని సిబ్బంది మర్యాదపూర్వకంగా భక్తులపై చూపించాలని ఏకంగా ఓ మహిళ సిబ్బంది ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగజేస్తుందని ఆలయ ఈవో కు వ్రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఆ మహిళా సిబ్బందిపై చర్యలు తీసుకునే విధంగా అధికారులు చొరవ చూపాలని లేనిచో అట్టి మహిళపై, పై అధికారులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయమై ఆలయ ఈవో భక్తులకు సమాధానం ఇస్తూ ఫిర్యాదు చేస్తే అట్టి మహిళపై కఠిన చర్యలు తీసుకుంటానని భక్తులకు తెలిపారు.



## సకాలంలో డీఎస్సీ 2024 అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్ పట్టణంలోని జిల్లా విద్యా శిక్షణ సంస్థ మెట్టుగడ్డలో జరుగుతున్న డీఎస్సీ 2024 సర్టిఫికెట్ల పరిశీలన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆకస్మికంగా సందర్శించినారు. డీఎస్సీ 2024 అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన సకాలంలో పూర్తి చేయవలెనని కలెక్టర్ సూచించారు ఈ సందర్భంగా అభ్యర్థులతో, కమిటీ సభ్యులతో కలెక్టర్ మాట్లాడారు. పరిశీలన పూర్తయిన వెంటనే ఆ వివరాలను ఆన్లైన్లో పొందుపరచాలని సూచించారు. ఇప్పటివరకు సర్టిఫికెట్ల పరిశీలనకు రాని అభ్యర్థులకు ఫోన్ ద్వారా సంప్రదించి నీ 1:3 నిష్పత్తికి ఎంపికైన అభ్యర్థులందరూ సర్టిఫికెట్లు పరిశీలన చేసుకునే విధంగా ప్రయత్నించవలెనని డీఈఓ కు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఈ.వో రవీందర్ పాటు అసిస్టెంట్ డైరెక్టర్ అనసూయ, సీఎంఓ బాలు యాదవ్ బైకాని ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్ సూపరింటెండెంట్ శంభు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## 4 కోట్లు 4ఎకరాలు నగుబాట్లు

(మొదటిపేజీ తరువాయి)

అవసరాలకు కెటాయిస్తున్నారన్న సమాచారంతో ఆస్థలం మాదేనంటూ జర్నలిస్టులు ఓ బోర్డుకూడా పాతారు. ఆ విషయంలో ప్రస్తుత ఎమ్మెల్యేను కలవడంతో విషయంపై తనకు అవగాహన లేదని అధికారులను అడిగి వివరాలు తెల్సుకుంటానంటూ చెప్పారు. వెనువెంటనే హౌసింగ్ సొసైటీ ఆద్వర్యంలో జిల్లా కలెక్టరను బదావతను సంతోషును కలవడం జరిగింది.

***ఏమైనా పత్రాలున్నాయా?..*** ఎన్నికల ముందు రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో అప్పటి ప్రజా ప్రతినిధులు జర్నలిస్టులకు ఇదిగో ఇదే మీ స్థలం అంటూ చెప్పారని అందుకు సంబందించి అధికారికంగా ఎలాంటి పత్రాలు ఇవ్వలేదన్న విషయం కలెక్టర్ సంభాషణలో వ్యక్తమయింది. ఇండ్ల స్థలాల్లో పోజీషన్ తీసుకోవాలని గత కలెక్టర్, గత ఎమ్మెల్యేలు చెప్పారని జర్నలిస్టులు కలెక్టర్‌కు వివరించగా నాలుగు ఎకరాల భూమిని జర్నలిస్టులకు కెటాయించినట్లు మీవద్ద ఏమైనా లిఖిత పూర్వకంగా ఉంటే చూపాలని కలెక్టర్ కోరారు. కేవలం నోటి మాటతోనే చెపితే సరిపోదని స్పష్టం చేశారు. జర్నలిస్టులకు ప్లాట్ల కెటాయింపు అన్నది ప్రభుత్వ పరంగా రూపొందించే విధి విదానాల ఆధారంగానే జరుగుతుం దని అంతవరకు జర్నలిస్టులు ఎవ్వరూ ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ఆభూమిలోకి వెల్లరాదని నిక్కచ్చిగా కలెక్టర్ స్పష్టం చేశారు. దీంతో దశాబ్దకాలంగా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు అన్న నాటకానికి తెర వేసినట్లయింది.

## ఫోటోగ్రాఫర్లు చేపట్టే సేవా కార్యక్రమాలు అభినందనియం

(మొదటిపేజీ తరువాయి)

ఆధ్వర్యంలో నిర్వహించే ఇలాంటి క్రీడలలో ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్ పాల్గొనాలని క్రీడలు ఆడడం వలన దేహదారుద్యం సమకూరుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు చెడు వ్యసనాలను దరిచేరనివ్వకుండా ఉండాలని ఎవరు కూడా చెడు మార్గంలో వెళ్లి కుటుంబాలను ఇబ్బందుల్లోకి నెట్టకూడదని ఆయన ఫోటోగ్రాఫర్లకు సూచించారు అనంతరం ఆయన క్రీడాకారులతోపాటు క్రికెట్ ఆడి కార్యక్రమాన్ని ప్రారంభించారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, పట్టణ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## గ్రంథాలయ చైర్మన్‌ని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**కోయిల్ కొండా మేజర్ న్యూస్,** నారాయణపేట జిల్లా గ్రంథాలయ చైర్పర్సన్ గా నూతన%శీ% గాపదవీ బాధ్యతలు చేపట్టిన వార్ల విజయ్ కుమార్ ని అంకిళ్ళ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు నాయకులు సంపత్ కుమార్ ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తరపున భవిష్యత్తులో ఇంకా మంచి పదవులు పొందాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలోఖతాల్ హుసేన్, నర్సింలు గౌడ్ ,కృష్ణయ్య, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## నెల రోజులుగా నిలిచిపోయిన108అంబులెన్స్ సేవలు

**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలో గల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అత్యవసర చికిత్స నిమిత్తం ఉండవలసిన108 అంబులెన్స్ గత నెల రోజులుగా లేకపోవడంతో మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇక్కడ ఉన్న108 వాహనం రిపేర్లో ఉన్నందున అత్యవసర సేవలకు నెల రోజులుగా బ్రేక్ పడింది.ఇకనైనా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి108సేవలను అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**గోపాలపేట మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం నాడు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తిరుపతయ్య పార్టీ అధ్యక్షుడు బాలరాజు యాదవ్ హరియ నాయక్ చంద్రశేఖర్ మన్యం నాయక్ శివకుమార్ ఎద్దుల గోపాల్ జహంగీర్ రాజు వెంకటేష్ రవి వెంకటయ్య ఈశ్వర్ వెంకట్ స్వామి ఆర్ వెంకటయ్య నాగరాజు శ్రీనివాస్ రెడ్డి శంకరయ్య

## దన లక్ష్మి అలంకరణలో అమ్మవారి దర్శనం



**వెల్దండ మేజర్ న్యూస్.** మండల కేంద్రంలోని బుధవార్ పేట ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం ధనలక్ష్మి అలంకరణలో అమ్మవారు దర్శనమిచ్చారు బాదం పాండు సక్కుబాయి దంపతులు పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా మహిళలు అమ్మవారికి ప్రత్యేక లక్ష్మీ అష్టోత్తర శతనామావళి పఠనం గావించి కుంకుమార్చన చేశారు అనంతరం అన్నప్రసాద వితరణ గావించారు కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పూరి అనిల్, ప్రధాన కార్యదర్శి బి క్కుమాండ్ల రాజు. కోశాధికారి పాలది సంతోష్. ఆర్యవైశ్య సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి మిర్యాల రాజయ్య. జూలూరు ఈశ్వరయ్య, ఆలంపల్లి కృష్ణ, జూలూరి బాలస్వామి. ఉప్ప శ్రీనివాస్. పస్పుల రాఘవెందర్. లక్ష్మీనారాయణ. శ్రీకాంత్. నవీన్ ఆర్యవైశ్య మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు ఈ సందర్భంగా పూజలు నిర్వహించిన దంపతులను శాల్వాలతో సన్మానించారు

## వైభవంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు



**తెలకపల్లి మేజర్‌న్యూస్:** దేవిశరన్నవ రాత్రి ఉత్సవాలు తెలకపల్లిమండల కేంద్రంలోని వివిధ గ్రామాల లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపాలలో కొలువైన దుర్గా మాతను సాంప్రదాయరీతిలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తు న్నారు. మండల పరిధిలోని రామ్ రెడ్డి పల్లి గ్రామంలో దుర్గామాత కమిటీ సభ్యులు రామ్ రెడ్డి పల్లి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో దుర్గా మాత నవరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం రెండవ రోజు అమ్మ వారు గాయత్రీ దేవి అవతారంలో భక్తులకు దర్శన మిచ్చారు. భక్తులు పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు భక్తి శ్రద్ధలతో సామూహికంగా కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం నైవేద్యాలను అమ్మవారికి సమర్పించి మొక్కులు తీర్చు కున్నారు.ఈ కార్యక్రమంలో అర్చకులు శ్రీకాంత్ శర్మ నిర్వాహకులు గ్రామ పెద్దలు దుర్గామాత కమిటీ సభ్యులు రామ్ రెడ్డి పల్లి పాల్గొన్నారు.

## దేవరకద్ర తహసిల్దార్‌ను సన్మానించిన మాజీ ఎంపీటీసీ.వెంకట్ రాములు



**దేవరకద్ర మేజర్ న్యూస్:** దేవరకద్ర మండల కేంద్రంలోని శుక్రవారం. నాడు.దేవరకద్ర నూతన తహల్ సిల్ దార్.కృష్ణాయ.ను. మాజీ ఎంపీటీసీ వెంకట్ రాములు. మర్యాదపూర్వకంగా కలిసి సలవుతో సత్కరించి. ఘనంగా నిర్వహించారు. వారి వెంట. సిఐటియు వేణుగోపాల్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మా కంపెనీ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ మాజీ ఎమ్మెల్యే పాదయాత్ర



**కోస్గి మేజర్ న్యూస్:** కొడంగల్ నియోజకవర్గంలో ఫార్మా కంపెనీ ఏర్పాటు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ కొడంగల్ మాజీ శాసనసభ్యులు పట్నం నరేందర్ రెడ్డి బాధితులకు అండగా పాదయాత్ర చేపట్టనున్నట్లు మండల బిఆర్ఎస్ నాయకులు శ్యాసం రామకృష్ణ,వెంకట్ నర్సింలు, కోనేరు సాయప్ప, నర్సింలు, శ్రీనివాస్ తెలిపారు.శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ దుద్యాల్ మండలంలోని లగచర్ల, హకీంపేట్, పోలేపల్లి పులిచెర్లకుంట తండా, ఈర్లపల్లి తండా, రోటిబండ తండా గ్రామాలలో ఫార్మా విలేజ్‌ను ఏర్పాటు చేయాలనుకున్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ రైతులకు మద్దతుగా పాదయాత్ర చేపట్టనున్నట్లు వారు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ జరిపి బ్యాంకులో లోన్లు ఇవ్వాల్సిందిగా దుద్యాల మండలంలోని పోలేపల్లి శ్రీ రేణుక ఎల్లమ్మ మాత దేవాలయం నుంచి కొడంగల్ లోని వెంకటేశ్వర స్వామి దేవాలయం వరకు 20 కిలోమీటర్ల పొడవున మహా పాదయాత్ర చేయనున్నారు, ఈనెల 9న దూద్యల్ మండలం పోలేపల్లి గ్రామ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం నుండి ఈ యాత్ర ప్రారంభమవుతుందని అన్నారు. పట్నం నరేందర్ రెడ్డిపాదయాత్రకు అండగా ఫార్మా బాధిత రైతులు ఫార్మా బాధిత గ్రామాల ప్రజలు పాల్గొంటారని అన్నారు.

## ముళ్ల పొదలు తొలగింపు



**కృష్ణ మేజర్‌న్యూస్:** మండలంలోని కున్సి గ్రామంలోని రహదారికి ఇరువైపులా అడ్డంగా ఉన్న ముళ్ల పొదలను శుక్రవారం గ్రామ పంచాయతీ అధ్వర్యంలో జెసిబి సహాయంతో తొలగించారు. రోడ్డుకు అడ్డంగా కంప చెట్ల వల్ల పాదచారులు, ఆటు ఎదురుగా వస్తున్న వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రమాదాలకు దారీ తీయడంతో గ్రామ సభలో గ్రామస్తులు చర్చించి యాద్గిగి 150 జాతీయ రహదారి చెక్పోస్ట్ గెట్ నుండి గ్రామ రహదారి చివర లాల్ సాబ్ వరకు రోడ్డుకు ఇరువైపులా ఏపుగా పెరిగిపోయిన ముళ్ళ పొదలు తొలగించే కార్యక్రమం చేపట్టిన్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్వామినాథ్, స్పెషల్ ఆఫీసర్ సుధీర్,సోమ శేఖర్ గౌడ్, పల్లె సురేష్,నల్లె నర్సప్ప, ఎం. రాంచందర్ , శ్రీనివాసులు,బాల్ రాజ్, ఎస్.నాగప్ప, రాజు, సాయిబన్న, ప్రతిపక్ష నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## వర్గీకరణ అమలు చేయకుండా డీఎస్సీ ఫలితాలు విడుదల చెయ్యడం అన్యాయం



**నారాయణపేట మేజర్ న్యూస్:** మంద కృష్ణ మాదిగ ఆదేశం మేరకు శుక్రవారం రోజు జిల్లా హెడ్ క్వార్టర్స్ అంబేద్కర్ కళాభవన్ లో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మరియు అన్ని అనుబంధ సంఘాల జిల్లా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కర్రెప్పఅలియాస్ కళ్యాణ్ మాదిగ, ఏంఎస్పి జిల్లా అధ్యక్షులు గుడిసె వెంకటయ్య మాదిగ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరణ అమలు చేయకుండా డీఎస్సీ ఫలితాలు విడుదల చెయ్యడం అంటే మాదిగలను విస్మరించడమే అవుతుంది. ఆగస్టు 1 నాడు సుప్రీం కోర్టు వర్గీకరణ రాష్ట్రాలు చేసుకోవచ్చు అని తీర్పు ఇచ్చిన కమిటీల పేరిట కాలయాపన చేస్తూ మాదిగలను వంచిస్తున్నాడు సీఎం రేవంత్ రెడ్డి తీర్పు వచ్చిన తర్వాత మంద కృష్ణ మాదిగ కంటే ముందు సీఎం రేవంత్ రెడ్డి శాసన సభలో వర్గీకరణ చేసే మొదటి ముఖ్యమంత్రి నేనే అంటే మాదిగలు నమ్మి రెండు నెలలు ఎదురు చూశామని అయిన ఇంకా రేవంత్ రెడ్డి మాదిగలను మోసం చేసే ప్రయత్నం చేస్తూనే ఉన్నారని చెప్పడం జరిగింది. మాదిగలను డీఎస్సీ ఫలితాలలో విస్మరించినందుకు నిరసనగా అక్టోబర్ 9 నాడు డీఎస్సీ ఉద్యోగస్తులకు నియామక పత్రాలు ఇస్తున్నారో అదే రోజు జిల్లా హెడ్ క్వార్టర్స్ లో మాదిగల నల్ల జెండాల ప్రదర్శన చేసి నిరసన తెలుపుతమని హెచ్చరించడం జరిగింది. సిఎం రేవంత్ రెడ్డితో తాడోపేడో తేల్చుకుంటామని హెచ్చరించడం జరిగింది. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కర్రెప్పఅలియాస్ కళ్యాణ్ మాదిగ, ఎమ్మెస్పి జిల్లా అధ్యక్షులు గుడిసె వెంకటయ్య మాదిగ, జిల్లా నాయకులు అశోక్ మాదిగ, మగనూరు మండల నాయకులు దినేష్ మాదిగ, సంజీవ్ మాదిగ, పరశురాము మాదిగ, నారాయణపేట మండల నాయకులు ఆనంద్ మాదిగ, సునీల్ మాదిగ, హన్మంతు రావు మాదిగ, వెంకటప్ప మాదిగ, పాల్గొన్నారు

## రామగుండం థర్మల్ ప్లాంట్‌ను జెన్కో ద్వారానే నిర్వహించాలి

### - విద్యుత్ ఉద్యోగుల జేఏసీ డిమాండ్



**పాలమూరు మేజర్ న్యూస్:** రామగుండం విద్యుత్ ప్లాంట్ ను జెన్కో సంస్థ ద్వారానే నిర్వహించాలని విద్యుత్ ఉద్యోగుల జేఏసీ (తెలంగాణ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ) డిమాండ్ చేసింది. శుక్రవారం జిల్లా కేంద్రంలోని విద్యుత్ సంస్థ కార్యాలయం ఎదురుగా జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యోగులు భోజన విరామ సమయంలో నిరసన తెలిపారు. విద్యుత్ రంగా సంస్థను నిర్వీర్యం చేసే విధానాలు మానుకోవాలని, ప్రభుత్వ రంగ విద్యుత్ సంస్థలను కాపాడాలని లేదంటే ఆందోళన తీవ్రం చేస్తామని హెచ్చరించారు. ధర్నా కార్యక్రమంలో తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల సంఘం జేఏసీ ప్రతినిధులు నవీన్, చంద్రశేఖర్, వెంకట్ నారాయణ, సోమశేఖర్, స్వామి, బాబయ్య, వెంకట్రాముడు, బలరాం నాయక్, రామరాజు,విజయ్ కుమార్విద్యశాఖఉద్యోగులు,ఇంజనీర్లు, కార్మికులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో అరుదైన శాస్త్ర చికిత్స



**పాలమూరు మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో వైద్యులు మైక్రో లారింజయల్ అనేఅరుదైన శస్త్ర చికిత్సను నిర్వహించారు. నారాయణపేట జిల్లా గుండుమల్ కి చెందిన చేతన్ కౌశిక్ రెడ్డి ( వయసు 16 ఏళ్ళు) యువకుడు స్వర పేటికలోని నాడులపై ఎడమవైపు కంతి ఉండడంతో తీవ్రమైన గొంతు నొప్పితో ఇబ్బంది పడుతున్నాడు. ఫలితంగా బొంగురు గొంతుతో గత మూడు నెలలుగా మాట్లాడలేని పరిస్థితిలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స కోసం వచ్చాడు. ఆస్పత్రి ఇఎన్టి విభాగాధిపతి, ఆస్పత్రి సూపర్నెంట్ డాక్టర్ సంపత్ కుమార్ సింగ్ ఇతర వైద్య బృందంతో కలిసి రోగికి అన్ని రకాల వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. గురువారం డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ వైష్ణవి, డాక్టర్ రామకృష్ణ, అనిస్తీసియా విభాగం అధిపతి డాక్టర్ మాధవి, డాక్టర్ అలీ, డాక్టర్ సంజీవ్, డాక్టర్ భారతిలతో కలసి రోగికి మైక్రో లారింజియల్ అనే సర్జరీని నిర్వహించి కణతిని తొలగించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఇంచార్జ్ సుపరింటెండెంట్ డాక్టర్ సంపత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ ప్రభుత్వ జనరల్ హస్పిటల్‌లో ఇలాంటి శస్త్ర చికిత్స నిర్వహించడం ఇదే మొదటిసారి అని, రోగి ఆరోగ్యంగా ఉన్నారని తెలిపారు. జనరల్ ఆస్పత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందిస్తున్నామని, ప్రజలంతా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రోగి కుటుంబ సభ్యులు వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

## బ్యాంకు సేవలపై కళాజాత ప్రదర్శనతో అవగాహన



**లింగాల, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రాయవరం గ్రామంలో శుక్రవారం సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ సంస్థ లింగాల ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ఆధ్వర్యంలో నారాయణ కళాజాత బృందం కర్నూల్ చే బ్యాంకు పథకాలపై కళాజాత ప్రదర్శన నిర్వహించి అవగాహన కల్పించారు. బ్యాంకు సేవలను రైతులు, ప్రజలు ఎలా వినియోగించాలో నాటక, పాటల ద్వారా అర్థ మయ్యే రీతిలో వివరించా రు. రుణాలు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, డిజిటల్ బ్యాంకింగ్ భవిష్యత్ ప్రణాళికలో ఆర్థిక అక్షరాస్యత కీలక పాత్ర పోషిస్తుందన్నారు. బ్యాంకు పరిధిలోని ప్రజలందరూ ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, జీవన్ జ్యోతి బీమా యోజన, సుకన్య సమృద్ధి యోజన, అటల్ పింఛన్ యోజన వంటి పథకాలను వినియోగించు కోవాలని వాటి గురించి అవగాహన చేసుకోవా లని కల్పించారు . ప్రస్తుతం ఉన్న డిజిటల్ బ్యాంకు వ్యవహారాల్లో బీసీ పాయింట్లు, ఎటిఎం సదుపాయాలు, ఇతర సమాచారాలు బ్యాంకు నుండి లభిస్తాయని పేర్కొన్నారు. ప్రజలందరూ తమ అకౌంట్లోని డిపాజిట్లు, విత్‌డ్రాలు బ్యాంకు లోనే కాకుండా ఎటిఎంలలో కూడా తీసుకోవచ్చునని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రం లింగాల కౌన్సిలర్లు ఎండి మన్సూర్, జర్పుల రూపేష్, శ్రీశైలం పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా ఎన్నికైన అడ్వకేట్ రాజేందర్‌ను సన్మానం : బార్ అసోసియేషన్ సభ్యులు



**అచ్చంపేట మేజర్‌న్యూస్ :** జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా అచ్చంపేటకు చెందిన అడ్వకేట్ జి.రాజేందర్ ఎన్నికైన సందర్భంగా శుక్రవారం అచ్చంపేట పట్టణంలోని బార్ అసోసియేషన్ కార్యాల యంలో బార్ అసోసియేషన్ సభ్యులు రాజేందర్ ను పూలమాలలతో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ తమ మిత్రుడు తెలంగాణ ఉద్యమ పోరాటంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుని, నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా సన్మానం చేసి సత్కరించడం జరిగిందని అన్నారు

## ఎంఈఓలకు టిజియూఎస్ సన్మానం



**మహబూబ్ నగర్ మేజర్‌న్యూస్:** శుక్రవారం తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో నవాపేట్ మండల్ ఎంఈఓ నాగ్య నాయక్, మహబూబ్ నగర్ అర్బన్ మండల్ ఎంఈఓ లక్ష్మణ్ సింగ్, బాలనగర్ మండల్ ఎంఈఓ శంకర్, మహమ్మద బాద్ మండల్ ఎంఈఓ రాజు నాయక్, హన్వాడ మండలం ఎంఈఓ గోపాల్ నాయక్ లను టీజీ యూఎస్ తరఫున శాలువాలతో సన్మానం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర టిజియూఎస్ అధ్యక్షులు గోవింద్ నాయక్ , మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు ధారాసింగ్, ప్రధాన కార్యదర్శి హీరాలల్ , వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న వాళ్లకు పార్టీ పదవులు దక్కుతాయి

**- కార్యకర్తలు అధైర్య పడవద్దు - స్థానిక ఎన్నికలకు సిద్ధం అవ్వండి**

**- మాజీ ఎమ్మెల్యే చతిస్గడ్ రాష్ట్ర ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్**



**అలంపూర్ మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీ కొరకు సేవ చేసే వారికి పార్టీ పదవులు దక్కుతాయని పదవులు రాని కార్యకర్తలు ఎవరు ఆ ధైర్య పడవద్దు అని ఆలంపూర్ మాజీ ఎమ్మెల్యే చతిస్గడ్ రాష్ట్ర ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ అన్నారు. శుక్రవారం రోజు అలంపూర్‌లోని బీఆర్ఎస్ ఫంక్షన్ హాల్‌లో నూతన ఆలయ పాలకమండలి కమిటీ సభ్యులకు కార్యకర్తల సమక్షంలో సన్మానం ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కొరకు కష్టపడిన ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని కార్యకర్త ఎవరు అధైర్య పడకుండా ఎవరికి ఏ సమస్య వచ్చినా నేనుంటానని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. నూతనంగా ఆలయ పాలకమండలి చైర్మన్, సభ్యులు పార్టీ కొరకు గత కొన్ని సంవత్సరాలుగా ఉన్నారని ఈరోజు వారికి ఆ పదవులు దక్కడం వారి అదృష్టం అని అన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఆయా గ్రామాలలో స్థానిక సంస్థల ఎలక్షన్లకు సిద్ధం కావాలని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలకు న్యాయం జరిగే విధంగా ముందుకు దూసుకు వెళ్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కొరకు పనిచేసిన సీనియర్ కార్యకర్తలకు నేడు పార్టీ పదవులు దక్కి కాంగ్రెస్ పార్టీ న్యాయం చేసిందని అన్నారు. బిఎస్ఎన్ఎల్ టెలికాం కమ్యూనికేషన్ మెంబరుగా ఇస్మాయిల్ ను మరియు జోగులాంబ గద్వాల జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా నీలి శ్రీనివాసులు మార్కెట్ యార్డ్ చైర్మన్గా దొడ్డపను కాంగ్రెస్ ప్రభుత్వం వీరికి న్యాయం చేయడం జరిగిందని తెలిపారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో కార్యకర్తలు సైనికులుగా పని చేసి అత్యధికంగా సీట్లను గెలిపించుకోవాలని కార్యకర్తలకు సూచించారు.

***- ఎమ్మెల్యేగా గెలిచి ఉంటే మంత్రి అయ్యేవాడు.. మాజీ జడ్పీ చైర్మన్ సరిత తిరుపతయ్య..*** అలంపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నుండి మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఎమ్మెల్యేగా గెలిచి ఉంటే మంత్రి అయ్యేవాడని జోగులాంబ గద్వాల జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ సరిత తిరుపతయ్య అన్నారు. అలంపూర్ లోని బిఆర్ఎస్ ఫంక్షన్ హాల్‌లో నూతన పాలకమండలి సభ్యులు కార్యకర్తల సమావేశంలో సరిత మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ మంత్రి అయి ఉంటే జోగులాంబ గద్వాల జిల్లాతో పాటు అల్లంపూర్ నియోజకవర్గం కూడా అభివృద్ధి దిశగా ముందుకు వెళ్లి ఉండేదని తెలిపారు. అలంపూర్ నియోజకవర్గ ప్రజలు కార్యకర్తలు సంపత్ కుమార్ ను నియోజకవర్గ అభివృద్ధి కొరకు ఎప్పుడైనా అతని దగ్గరకు వెళ్ళవచ్చని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, సంపత్ కుమార్ , ఆధ్వర్యంలో ఆయా పదవులు చేపడుతున్నారు అంటే వారు చాలా అదృష్టం అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు పార్టీ ఎప్పుడు అన్యాయం చేయాలని ముందు ముందు ఇంకా అనేక పదవులను పార్టీని నమ్ముకున్న వారు పొందుతారని తెలిపారు. అలంపూర్ నియోజకవర్గం అభివృద్ధి దిశగా సంపత్ కుమార్ తోనే అది సాధ్యమవుతుందని తెలిపారు. అష్టాదశ శక్తిపీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాల నూతన పాలకమండలి చైర్మన్ సభ్యులు ఆలయ అభివృద్ధి కొరకు ముందుకు వెళ్లాలని అన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నూతన పాలకమండలి అన్ని సౌకర్యాలు కల్పించి ఉంచాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే ఏకైక శక్తి పీఠంగా అలంపూర్ ప్రాంతంలో ఉండడం మనం చేసుకున్న అదృష్టమని ఆ అదృష్టంలో నూతన పాలకమండలి చైర్మన్గా కొంకల నాగేశ్వర్ రెడ్డి మరియు కమిటీ సభ్యులు ఉండటం వారు చేసుకున్న జన్మ పుణ్యమని తెలిపారు. నూతనంగా ఎన్నికైన పాలకమండలి కమిటీ అభివృద్ధి కొరకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కృషితో మరియు మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ముందుకు వెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శంషాద్ ఇస్మాయిల్ ,మహేష్ గౌడ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప, గ్రంథాలయ జిల్లా చైర్మన్ నీలి రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కుమార్ ,నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ నెల పింఛన్ ఎప్పుడు ఇస్తారు ?

**- కాంగ్రెస్ హామీ చేయూత పథకం అమలు ఇంకెప్పుడు? - జనసేన పార్టీ వనపర్తి కోఆర్డినేటర్ ముకుంద నాయుడు**



**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** ఎన్నికల నాటి కాంగ్రెస్ మెనిఫెస్టో 6 గ్యారంటీల పూర్తి అమలు ఇంకెప్పుడు? వికలాంగులకు 6 వేలు వృద్ధులకు 4 వేలు ఎక్కడ వేస్తున్నారని ప్రభుత్వం వచ్చిన వంద రోజుల్లో హామీల అమలు అన్నదానిపై ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు సమాధానం ఇవ్వాలని జనసేన పార్టీ వనపర్తి కోఆర్డినేటర్ ముకుంద నాయుడు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముకుంద నాయుడు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వృద్ధులు వికలాంగులతో సహా ప్రజల్ని మభ్యపెడుతూ పాలన కొనసాగిస్తుంది. ప్రతి నెల మొదటి వారంలోనే అందాల్సిన పెన్షన్ డబ్బులు సెప్టెంబరు నెల ముగిసిపోయిన ఇంకా వృద్ధులకు తమ బ్యాంకు ఖాతాల్లోకి ఆసరా పించన్ డబ్బులు జమకాలేదనిదానితో వృద్ధులు చాలా అవస్థలు పడుతున్నారని జనసేనా పార్టీ వనపర్తి కోఆర్డినేటర్ ముకుంద నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం పింఛను డబ్బులతోనే అవే జీవనాధారంగా చేసుకొని జీవితం గడిపే వృద్ధుల కుటుంబాలు ఉన్న తరుణంలో ఇలా ఒక నెల పూర్తయి ఇంకో నెల అక్టోబర్ లో 4 రోజులు పూర్తి కావొస్తున్న వారి బ్యాంకు ఖాతాల్లో పించన్ డబ్బులు పడకపోతే ఏ పని చేసుకోలేని వృద్ధులు అలాగే వికలాంగులు వారి జీవితం ఎలా కొనసాగిస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అంతే కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా ఇస్తామన్న 4 వేల పింఛను తక్షణమే అమలుచేసి సెప్టెంబర్ నెల మరియు అక్టోబర్ నెల పెన్షన్ ఆసరా పించన్ దారులకు బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ వేసి, అర్హత కలిగిన వయస్సు పైబడిన వృద్ధులందరికి ఆసరా పెన్షన్ల జాబితా మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని సంభందింత అధికారులను డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. చేయూత పథకం అమలులో ఈ జాప్యం ప్రభుత్వానికి సిగ్గుచేటు అని పేర్కొన్నారు.

## సీఎం పర్యటన సందర్భంగా తగిన ఏర్పాట్లు చేయాలి ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**వంగూరు మేజర్ న్యూస్.** విజయదశమి రోజున సీఎం రేవంత్ రెడ్డి సొంత గ్రామమైన కొండారెడ్డి పల్లికి విచ్చేస్తున్న సందర్భంగా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత గ్రామమైన కొండారెడ్డి పల్లికి దసరా పండుగకు విచ్చేస్తున్న సందర్భంగా ఎమ్మెల్యేడాక్టర్ వంశీకృష్ణ శుక్రవారం సంబంధిత అధికారులతో కలిసి ఏర్పాటను పరిశీలించారు. అనంతరం ఆయన సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రతి సంవత్సరం దసరా పండుగకు విచ్చేస్తున్న మాదిరిగా ఈసారి సీఎం హోదాలో దసరా పండుగ రోజు సాయంత్రం నాలుగు గంటలకు విచ్చేస్తున్నందున ఎలాంటి సమస్యలు తలెత్తకుండా తగిన ఏర్పాట్లను చేయాలని ఆయన సూచించారు. కొండారెడ్డిపల్లి గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను సీఎం ప్రారంభించనుండడంతో వాటిని త్వరితగతిన సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి పూర్తి చేయాలని ఆదేశించారు. ఎనుముల రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక తొలిసారిగా స్వగ్రామానికి విచ్చేస్తున్న సందర్భంగా భారీ ఏర్పాట్లతో స్వాగతం పలకనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాండురంగా రెడ్డి వేమారెడ్డి నారాయణరెడ్డి జైపాల్ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు

## ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమం పై అవగాహన కల్పించిన అంగన్వాడి ఆశా కార్యకర్తలు



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** చిమనగుంటపల్లి గ్రామంలో ఫ్రైడే డ్రై డేలో భాగంగా ఆరోగ్యశాఖ వారి ఆధ్వర్యంలో అంగన్వాడి ఏఎన్ఎం ఆశ కార్యకర్తలు ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. శుభ్రత గురించి ప్రజలకు అవగాహన కల్పించి ఎక్కువ రోజులు పాటు నీళ్లని నిల్వ చేసుకోవడం వల్ల నీటిలో ఏర్పడే కీటకాల గురించి అవి కడుపులోకి వెళ్లి రకరకాల రోగాల బారిన పడి రోగాల పాలు బారిన పడడానికిఅవకాశం ఉందని తెలిపారు. ఇంటి పరిసరాల్లో పిచ్చి మొక్కలు పెరగ కుండా శుభ్రం చేసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మద్దిలేటి,ఏఎన్ఎం నీలమ్మ, అంగన్వాడి కార్యకర్తలు మంజుల, రుక్మిణి, ఆశ కార్యకర్తలు రాణి, చంద్రకళ,నిర్మల, మాధవి పాల్గొన్నారు.

## బ్రహ్మచారిని అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారు



**అచ్చంపేట మేజర్‌న్యూస్ :** అచ్చంపేట మండల పరిధిలో గల శ్రీశైల ఉత్తరముఖ ద్వారమైన శ్రీ ఉమామహేశ్వర పుణ్యక్షేత్రంలో దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అమ్మవారు బ్రహ్మచారిని అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయానికి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారంని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## శ్రీ బాలాత్రిపుర సుందరి దేవిగా అమ్మవారు



**అచ్చంపేట మేజర్ న్యూస్:** అచ్చంపేట పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ శివాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల లో భాగంగా రెండవ రోజు శుక్రవారం అమ్మవారు శ్రీ బాల త్రిపుర సుందరి దేవి రూపంలో ఎరుపు రంగు చీరలో భక్తులకు దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా గంజి జగదీశ్, మాకం మహేష్, మాకం వెంకటేష్ దంపతులు ముల విరాట్ విగ్రహానికి, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహిళలు కుంకుమార్చన చేసి, బతుకమ్మలు ఆడారు. ఆలయ అధ్యక్షుడు వనం పర్వతాలు, ధనరాజ్, రాములు, వేణు, నారాయణ, నర్సింహ, మల్లయ్య, మహిళ సంఘం అధ్యక్షురాలు శకుంతల, గీత, హైమావతి లు పాల్గొన్నారు.

**లింగాల,మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన లింగాలలోని మార్కెట్లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో దుర్గా మాత నవరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం రెండవ రోజు అమ్మ వారు గాయత్రీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. పలువురు మహిళలు భక్తి శ్రద్ధలతో సామూహికంగా కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం నైవేద్యాలను అమ్మవారికి సమర్పించి మొక్కులు తీర్చు కున్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రామాచార్యులు నిర్వాహకులు పాల్గొన్నారు. అవుసలికుంట గ్రామంలో దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా భక్తులు తొమ్మిది రోజుల మాల ధారణ గావించారు. భక్తిశ్రద్ధలతో కఠినమైన నియమనిష్ఠలతో మాలధారణ గావించి దీక్ష చేపట్టిన భక్తులు దుర్గామాతకు పూజలు చేస్తున్నారని పూజారి దైవాజ్ఞ కృష్ణ మోహన్ శర్మ తెలిపారు.



## మహాలక్ష్మి అలంకరణలో వాసవి మాత



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం వాసవి కన్యకాపరమేశ్వరి మాతను మహాలక్ష్మి దేవి రూపంలో అలంకరించారు ఉత్సవ కమిటీ అధ్యక్షులు హరిబాబు మరియు కమిటీ ఆధ్వర్యంలో వైభవపీతంగా నిర్వహిస్తున్న పూజా కార్యక్రమాలలో భాగంగా ఆలయ అర్చకులు సామూహిక నిత్య పూజలతో పాటు మంగళహారతి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంకాల ప్రదోష పూజ సహస్ర పారాయణం కుంకుమార్చన అనంతరం సాయి లహరి కూచిపూడి భరతనాట్య కళాక్షేత్ర నిర్వాహకులు పోలోజు సత్యం ఆధ్వర్యంలో భరతనాట్యంతోపాటు జానపద నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో అశేషంగా భక్తులు పాల్గొన్నారు.

## వనపర్తి గ్రంథాలయ చెర్మైన్‌ను సన్మానించిన ఎమ్మెల్యే



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** వనపర్తి గ్రంథాలయ చైర్మన్ గా నూతనంగా ఎంపికైన జి గోవర్ధన్ ని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సన్మానించారు శుక్రవారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వచ్చిన ఆయనకు ఎమ్మెల్యే మేఘారెడ్డి శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు

## జిల్లాలో 31 కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు : జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** వనపర్తి జిల్లాలో 31 కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. స్పెషల్ సమ్మరీ రివిజన్ 2025లో భాగంగా శుక్రవారం కలక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ వనపర్తి జిల్లాలో పెరుగుతున్న ఓటర్ల దృష్ట్యా, ప్రస్తుతం ఉన్న పోలింగ్ కేంద్రం ఓటరు ఇంటి నుండి 2 కిలోమీటర్లకు ఎక్కువ దూరం ఉన్న వాటిని పరిశీలించి 31 కొత్త పోలింగ్ కేంద్రాలు, 6 లోకేషన్ మార్పులు, కొన్ని పోలింగ్ కేంద్రాల పేర్లు మార్పు కు ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగిందని వివరించారు. ఇందులో వనపర్తి నియోజకవర్గంలో 20 కొత్త పోలింగ్ కేంద్రాలు, దేవరకద్ర లో 4, మక్తల్ నియోజకవర్గంలో 1, కొల్లాపూర్ నియోజక వర్గంలో 6 పోలింగ్ కేంద్రాలు కొత్తగా ఏర్పాటుకు ప్రతిపాదనలు చేయడం జరిగిందని తెలిపారు. కొత్త పోలింగ్ కేంద్రాలు, స్థల మార్పు పై గూగుల్ ఎర్త్ చిత్ర పటం ద్వారా చూపించారు. ఏమైనా అభ్యంతరాలు, మార్పు చేర్పులు ఉంటే చెప్పాలని రాజకీయ పార్టీల ఆమోదంతో ప్రతిపాదనలు ఎన్నికల కమిషన్ కు పంపనున్నట్లు తెలియజేశారు. స్పందించిన పార్టీల ప్రతినిధులు స్థానికంగా కొన్ని పోలింగ్ కేంద్రాల మార్పుకు సిఫారసు చేశారు. టీచర్స్ కాలని, ఆర్టీసీ కాలని లో కొంత మంది ఓటర్లకు దూరం అవుందని, దూరం అవుతున్న వారికి సమీప పోలింగ్ కేంద్రానికి మార్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్పందించిన కలెక్టర్ మార్పు పై పరిశీలిస్తానని తెలిపారు. జనవరి 1, 2025 నాటికి 18 సంవత్సరాల వయస్సు పూర్తి అవుతున్న యువత పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. కొత్త ఓటర్ల దరఖాస్తులు, తొలగించాల్సిన ఓటర్ల దరఖాస్తులు, మార్పు చేర్పుల దరఖాస్తు వివరాలు ఎప్పటికప్పుడు రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికల కై రూపొందించిన తుది ఓటరు జాబితా ఇప్పటికే ప్రచురించి అన్ని గ్రామ పంచాయతీల్లో, ఎంపీడీఓ కార్యాలయాల్లో ఉంచడం జరిగిందన్నారు. ముసాయిదా ఓటరు జాబితాలో వచ్చిన ఫిర్యాదులు అన్ని పరిష్కరించి తుది జాబితా ప్రకటించడం జరిగిందన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు ఒక ప్రతిని ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, ఆర్డీవో పద్మావతి, ఈ సెక్షన్ సూపరిండెంట్ కిషన్ నాయక్, రాజకీయ పార్టీల ప్రతినిధులు కాంగ్రెస్ నుండి వెనాచారి, బి.ఆర్.ఎస్ సయ్యద్ జమిల్ , బిజెపి నుండి కుమార స్వామి, యం. ఐ.యం నుండి రహీం, సి.పి.యం. నుండి యం.డి. జబ్బార్, డి టి లు తదితరులు పాల్గొన్నారు.

## ఏకైక శక్తి పీఠాన్ని అభివృద్ధి దిశగా ముందుకు వెళ్లాలి

- ఐదు దశాబ్దాలుగా వాటిని నమ్ముకున్న నాయకుడు నాగేశ్వర్ రెడ్డి
- 8న అమ్మవారికి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి పట్టువస్త్రాలు సమర్పణ
- మాజీ ఎమ్మెల్యే చత్తీస్గడ్ ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్



**అలంపూర్ మేజర్ న్యూస్:** ఐదు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ వాటిని నమ్ముకుని ఉన్న నాయకుడు నూతన ఆలయ చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టబోతున్న కొంకల నాగేశ్వర్ రెడ్డి అని మాజీ ఎమ్మెల్యే చతిస్గడ్ రాష్ట్ర ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ అన్నారు. శుక్రవారం రోజు అలంపూర్ జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన నూతన పాలకమండలి ప్రమాణస్వీకారంలో మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ మాట్లాడుతూ, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడిగా అలంపూర్ నియోజకవర్గ కొంకల గ్రామానికి చెందిన నాగేశ్వర్ రెడ్డి పార్టీని నమ్ముకుని ఉన్నాడని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయనను గుర్తించి బాల బ్రహ్మేశ్వర స్వామి జోగులాంబ దేవి ఆలయ చైర్మన్గా ఆయనకు పదవి బాధ్యతలు చేపట్టడం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే ఏకైక శక్తిపీఠంగా విరాజిల్లుతున్న జోగులాంబ దేవి అమ్మవారి ఆశీర్వాదంతో నేడు ఆలయ చైర్మన్ గా మరియు కమిటీ సభ్యులుగా బాధ్యతలు చేపట్టిన నూతన కమిటీ ఆలయ అభివృద్ధి కొరకు కృషి చేయాలని తెలిపారు. ప్రత్యేకంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఆలయాలకు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి దిశగా ముందుకు వెళ్లేలా పాలకమండలి నిర్ణయించుకోని ముందుకు వెళ్లేలా నా వంతుగా అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. అలాగే పది సంవత్సరాలు పైబడి కాంగ్రెస్ పార్టీలో ఉన్న వారికి పార్టీ గుర్తించి ఆలయ కమిటీలో చోటు దక్కించడం జరిగిందని తెలిపారు. అష్టదశ 18 శక్తి పీఠాలలో ఐదవ శక్తిపీఠమైన జోగులాంబ అమ్మవారి ఆలయాలకు వేలాది మంది భక్తులు ప్రముఖులు వస్తుంటారని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గా ఆలయ ప్రాంతాల్లో స్వామివారిని అమ్మవారిని దర్శించుకునే విధంగా భక్తులకు సౌకర్యాలు కల్పించాలని నూతన పాలక మండలిని కోరారు. ఈనెల 8వ తేదీన రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టు వస్త్రాలు అందించడం జరుగుతుందని తెలిపారు. నూతన ఆలయ పాలకమండలి కమిటీలు 13 మంది సభ్యులను ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. ఒక సంవత్సరం కాలవ్యవధిలో ఉన్న పాలకమండలి ఆలయానికి సంబంధించిన పెండింగ్ పనులన్నీ పూర్తి చేసే విధంగా ముందుకు వెళ్లాలని పాలకమండలిని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికతతో శాంతియుత జీవనం సాధ్యం : ప్రజాకవి, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** ఆధ్యాత్మికతతో శాంతియుత జీవనం సహకార గుణాలు పెంపొందుతాయి అని ప్రజాకవి, ప్రముఖ వాగ్గేయకారుడు, కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న అన్నారు. గురువారం రాత్రి మండల పరిధిలోని గౌరారం గ్రామంలో చెన్నదాసు ప్రియ శిష్యుడు యక్షగాన కళాకారుడు గోరటి నరసింహ 16వ ఆరాధన ఉత్సవాలు వారి స్వగృహంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఆయన కుమారుడు ప్రముఖ కవి ప్రజా వాగ్గేయకారుడు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత ఎమ్మెల్సీ గోరటి వెంకన్న గురువారం రాత్రి వారి తండ్రిగారైన గోరటి నరసింహ ఆరాధన ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు గురువులు ఈశ్వరయ్య హనుమంత్ రెడ్డి వెంకటపతి కేశవాచారి, బాలస్వామి, చెన్నయ్య, బాలపీరు, ఆంజనేయులు ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో భజన సంకీర్తనలు నిర్వహించారు. శుక్రవారం తెల్లవారుజాము వరకు అంగరంగ వైభవంగా పూజా కార్యక్రమాలతో పాటు భజన భక్తి పాటలు సంస్కృతిక ఆధ్యాత్మిక కార్యక్రమాలు, యక్షగాన రంగస్థల కళాకారులు చింతామణి, సత్య హరిచంద్ర నాటక ప్రదర్శన నిర్వహించారు. యక్షగాన కళాకారు అల్లి రాణి విరాటపర్వం ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులతోపాటు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులు హనుమంత్ రెడ్డి, వెంకటపతి కేశవాచారి, బాబుమియా, ఉపాధ్యాయ కళాకారులు బాలస్వామి, మద్దిలేటి, యక్షగాన కళాకారు లు చెన్నయ్య, రామస్వామి, ఆంజనేయులు, బాలపీరు, వివిధ ప్రాంతాల కళాకారులు, గ్రామస్తులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేద్దాం -అసిస్టెంట్ కోఆర్డినేటర్ ఎం శ్రీనివాస్ యాదవ్



తెలకపల్లి మేజర్‌న్యూస్: అందరం కలిసి బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేద్దామని కోనేరు సంస్థ అసిస్టెంట్ కో ఆర్డినేటర్ ఎం శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పర్వతాపూర్ గ్రామంలో కైలాస్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ సౌజన్యంతో, కోనేర్ సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనపై ఇంటింటికి తిరిగి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండని అమ్మాయికి మరియు 21 సంవత్సరాలు నిండని అబ్బాయికి వివాహం చేయడం చట్ట ప్రకారం నేరం అని బాల్య వివాహాల వల్ల వారి జీవన విధానంలో, మానసిక స్థితిలో పరిపక్వత లేక వారి భవిష్యత్తు జీవితంలో ఎన్ని రకాల నష్టాలు జరుగుతాయో వారికి తెలిపారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లు నాకు తెలిసినా, నేను చూసినా వెంటనే సంబంధిత అధికారులకు అనగా "చైల్డ్ లైన్" 1098 కి, పోలీస్ శాఖ-100కు, కోనేరు కొనేర్ సంస్థ వారికి, గ్రామకార్యదర్శికి, తహసిల్దారుకు, చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్టు అధికారికి, సిడిపిఒ, బిబిఎ హెల్ప్ లైన్ నెంబరు 18001027222 వారికి, అంగన్వాడి వర్కర్లకు, పాఠశాల టీచర్లకు, ప్రజాప్రతినిధులకు తక్షణమే సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోనేరు సంస్థ అసిస్టెంట్ కోఆర్డినేటర్ ఎం శ్రీనివాస్ యాదవ్ తో పాటు గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజు గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నూతన జిల్లా అధికారిగా ప్రతినిధిగా గజరాజుల తిరుమలేష్



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కార్యాలయంలో నూతన జిల్లా అధికార ప్రతినిధిగా ఎన్నికైన గజరాజుల తిరుమలేష్‌ను బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్ చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు గతంలో ఆర్ఎస్ఎస్ ప్రాథమిక శిక్షావర్గ, ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా రెండుసార్లుగా, భారతీయ జనత యువమోర్చ్‌లో ఎనిమిది ఏళ్లుగా పనిచేయడం జరిగిందని గజరాజుల తిరుమలేష్ పేర్కొన్నారు గత మున్సిపల్ ఎన్నికల్లో అప్పటి మున్సిపల్ చైర్మన్ పై గట్టి పోటీ ఇచ్చానని అన్నారు, పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నందుకు పార్టీ నన్ను గుర్తించి ఇవ్వడం పదవి ఇవ్వడం పట్ల ఆనందంగా ఉందన్నారు రాబోయే మున్సిపల్ ఎలక్షన్లో 24 వ వార్డు బిజెపి జెండా ఎగరవేయడం లక్ష్యంగా పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు

## శివాలయ పున నిర్మాణం కోసం మార్కింగ్ ఇచ్చిన ఎండోమెంట్ అధికారులు



**గోపాలపేట మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని పాత శివాలయాన్ని కూల్చి కొత్తగా పున నిర్మాణం కోసం హైదరాబాదు నుండి వచ్చిన ఎండోమెంట్ అధికారులు శుక్రవారం నాడు ముగ్గు పోసి మార్కింగ్ ఇచ్చారు పున నిర్మాణం కోసం దాదాపు కోటి రూపాయల వ్యయంతో నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు ఎండోమెంట్ అధికారులు ఎస్సీ కే దుర్గాప్రసాద్ స్టేట్ స్తపతి వల్లి నాయగం డ్యూటీ ఈ వేమూరి శ్రీనివాస్ శర్మ ఏ ఈ కే బాలయ్య అసిస్టెంట్ స్థపతిలు పి గణేశ ఏ సంజీవ్ కుమార్ రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ ఎం కొండారెడ్డి దేవాలయ శిల్పి శంకరాచారి గ్రామస్తులు ఉన్నారు

## డెంగ్యూ వ్యాధులను అరికట్టాలి



**మదనాపురంమేజర్‌న్యూస్:** మలాపురం మండలంలోని కొన్నూరు గ్రామంలో డ్రైడే ప్రోగ్రాం నిర్వహించారు కాలనీలలో అపరిశుభ్రమైన మురుగు నీరు నిలువలు ఉన్నందున చెత్త వంటి వ్యర్థాలు పేరుకుపోయి డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, ఫైలేరియా వంటి అంటు వ్యాధులు ప్రబలుతున్నాయని వాటిని తొలగించేందుకు ముందు జాగ్రత్తగా ఆశా వర్కర్లు బ్లీచింగ్ పౌడర్ చల్లడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ రవికుమార్, ఆశవర్కర్లు, అంగన్వాడి టీచర్లు, కారాబర్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పార్టీ నాయకుని కూతురు నామకరణ కార్యక్రమంలో పాల్గొన్న మజీ ఎమ్మెల్యే



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండలంలోని మల్రెడ్డిపల్లి గ్రామ బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చర్ల శ్రీనివాస్ కూతురి డోలారోహణ మరియు నామకరణ మహోత్సవంలో నారాయణ పెట్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి పాల్గొని చిన్నారి చిరంజీవికి ఆశీర్వదించరు. మాజీ ఎంపిపి బక్క నరసప్ప మండల సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ ఉలిగుండం కిషన్ రావు కృతంపల్లి నారాయణ శ్రీధర్ నాయకులు, యువనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రారంభమైన"నల్ జల్ మిత్ర"శిక్షణా



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన"నల్ జల్ మిత్ర పథకం"క్రింద గ్రామీణ నీటి సరఫరా సహాయకుల మొదటి విడత శిక్షణలో భాగంగా ఈనెల 4 నుంచి 8 వరకు నాలుగురోజుల శిక్షణ కార్యక్రమం శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రారంభమైంది ఈ కార్యక్రమానికి ఎంపీడీవో జయరాం నాయక్,ఎంపీఓ బద్రునాయక్, నీటిపారుదల శాఖ అధికారులు ఇఇ, ఎఇ, శిక్షణ తీసుకునే అభ్యర్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉండాలి

### - పార్టీలకతీతంగా ఆలయాన్ని అభివృద్ధి చేసుకోవాలి - జోగులాంబ రైల్వే హాల్టును అభివృద్ధి చేస్తున్నాం
### - ప్రసాద్ స్కీం భవనం భక్తులకు ఒక వరం - మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణ



**అలంపూర్ మేజర్ న్యూస్:** అష్టదశ శక్తి పీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి అమ్మవారి ఆశీస్సులతో మరియు బాల బ్రహ్మేశ్వర స్వామి ఆశీస్సులతో రాష్ట్రం దేశం సుభిక్షంగా ఉండాలని మహబూబ్నగర్ బిజెపి ఎంపీ డీకే అరుణ అన్నారు. శుక్రవారం రోజు జోగులాంబ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కావడంతో ముందుగా డీకే అరుణ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో అభిషేకం జోగులాంబ దేవి అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన చండీ హెూమం పూజలు నిర్వహించారు. డీకే అరుణ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, అష్టదశ శక్తి పీఠాలలో ఐదవ శక్తి పీఠంగా విరాజిల్లుతున్న జోగులాంబ అమ్మవారు ఆలయ అభివృద్ధికి పార్టీలకతీతంగా అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. శుక్రవారం నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారం చేయడం జరిగిందని పాలకమండలి బాల బ్రహ్మేశ్వర స్వామి జోగులాంబ ఆశీస్సులతో ఆలయాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకువెళ్లాలని పాలకమండలని కోరారు. ఆలయాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పాలకమండలి సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ఏకైక శక్తిపీఠం తెలంగాణ రాష్ట్రంలోని జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్లో ఉండడం మన అదృష్టమని అన్నారు. ప్రసాద్ స్కీం కింద రూ .23 కోట్లతో చేపట్టిన భవనం భక్తులకు ఒక వరమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ ప్రసాద్ స్కీమ్ కింద అమ్మవారి పుణ్యక్షేత్రంలో భవనం నిర్మించి భక్తులు సౌకర్యార్థం ఏర్పాటు చేయడం సంతోషకరమని తెలిపారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కృషితో జోగులాంబ రైల్వే హాల్టు ఊహించని విధంగా అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. జోగులాంబ రైల్వే హాల్టుకు కిషన్ రెడ్డి ప్రత్యేక నిధులు కేటాయించి రైల్వే హాల్టు పనులు చేరవేగంగా జరుగుతుండడం సంతోషకరమని అన్నారు. జోగులాంబ రైల్వే హాల్ లో పనులు పూర్తయితే త్వరలోనే అన్ని రైళ్లు రాకపోకలు నిల్పడం జరుగుతుందని తెలిపారు. జోగులాంబ దేవి బాల పరమేశ్వర స్వామి వార్లను దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు జోగులాంబ రైల్వే హాల్టు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ప్రస్తుతం నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారం చేయడం సంతోషకరమని ప్రమాణ స్వీకారం చేసిన పాలకమండలి జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయ అభివృద్ధిపై దృష్టి సారించాలన్నారు. దేవుని గుడిలో రాజకీయం లేకుండా ఆయా పార్టీలను కలుపుకొని ఆలయం పాలగమండలి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా బిజెపి అధ్యక్షుడు రామచంద్రారెడ్డి రాజగోపాల్ , అధికార ప్రతినిధి మల్లయ్య, వినీత్, శరత్ బాబు ఉన్నారు.

## ధనలక్ష్మిదేవి అలంకరణలో వాసవి మాత దర్శనం





**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఆలయ ట్రస్ట్ చైర్మన్ జూలూరి రమేష్ బాబు ఆధ్వర్యంలో శుక్రవారం కన్నుల పండగ నిర్వహించారు. రెండవ రోజు వాసవి మాత ధనలక్ష్మి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. 20 లక్షల నగదు తో అమ్మవారిని ఎంతో దేదీప్యమానంగా అలంకరించారు. ఉదయం సుప్రభాత సేవతో మొదలై దంపతులచే సామూహిక కుంకుమార్చనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, అవోపా వారిచే అమ్మవారికి తిలక ధారణ కార్యక్రమం ఏర్పాటు చేశారు, అదేవిధంగా దేవతలందరికీ నైవేద్యం సమర్పించి మహా మంగళ హారతి ఇచ్చారు, అనంతరం తీర్థ ప్రసాద వితరణ భక్తులకు భోజన ప్రసాదం ఏర్పాటు చేశారు, సాయంత్రం మురళి మనోహర్ పుట్టి చే హిందుత్వం గురించి హిందూ సంప్రదాయాల గురించి ప్రసంగించారు, మహిళలచే పారాయణం, కోలాటం, దాండియా వివిధ కార్యక్రమాలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు గంప శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి నారాయణరాజు, దాచేపల్లి నితిన్ కుమార్, కోశాధికారులు పానుగంటి నవీన్, సంబు తరుణ్, వాస మనీష్, ఉత్సవ కమిటీ ముఖ్య సలహాదారులు దాచేపల్లి శ్రీనివాసులు, సంబు ముత్యాలు, వాస శేఖర్, గంధం కిరణ్ ప్రసాద్, గందె రవి, కల్వ రమేష్, గుబ్బ వెంకటేష్, కంది ప్రవీణ్, గార్లపాటి శ్రీనివాసులు, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, ఆర్యవైశ్య సంఘం అనుబంధ అనుబంధ సంస్థల సభ్యులు తదితరులు ఉన్నారు.

## దసరా పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : జిల్లా ఎస్పీ

**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** దసరా పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఈ సందర్భంగా శుక్రవారం వనపర్తి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ.రావుల గిరిధర్ మాట్లాడుతూ దసరా పండుగ సందర్భంగా పిల్లలకు సెలవులుండటంతో చాలా మంది తమ సొంత గ్రామాలకు కానీ ఇతర గ్రామాలకు గాని పట్టణాలకు గాని ప్రయాణాలు చేస్తూంటారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు. విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో, కారులలో పెట్టడం చేయరాదు. బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదు, తమతోపాటే తీసుకెళ్లాలి. గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలి. విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు. ఇంటి తలుపులకు సెంట్రల్ లాకింగ్ సిస్టంను ఏర్పాటు చేసుకొని, వాచ్ మెన్ లేదా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం మంచిది. అనుమానాస్పదంగా తమ వీధుల్లో తిరిగే కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ కు గాని సంబందిత పోలీస్ అధికారులకు గాని సమాచారం ఇవ్వాలి. అలాగే వాహన ప్రయాణాలు చేస్తారు కాబట్టి జాగ్రతలు పాటించాలని మరియు రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ జాగ్రతగా వాహనాలను నడుపుతూ ప్రశాంతంగా, క్షేమంగా తమ గమ్య స్థానాలకు చేరుకొని సంతోష కరంగా పండుగను జరుపుకోవాలని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు ప్రజలు పోలీసులతో సమన్వయంగా సహకరిస్తే చోరీలను నియంత్రించవచ్చు అని సంతోష కరమైన పండుగ ను ముందస్తూ జాగ్రతలతో ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు లేకుండా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ తెలిపారు.

## దుర్గామాత దీక్షలు చేపట్టిన యువకులు



**కోస్గి మేజర్‌న్యూస్:** దేవీ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని హిందు వాహిని ఆధ్వర్యంలో అనేకమంది యువకులు దుర్గామాత దీక్షలు చేపట్టారు. కోస్గి మండల పరిధిలోని అనేక గ్రామాలలో దేవి నవరాత్రులను పురస్కరించుకొని ఆయా గ్రామాలలో అమ్మవారి విగ్రహ మంటపాలను ఏర్పాటు చేసుకొని దుర్గామాత దీక్షలు తీసుకున్నారు. దీక్షల సందర్భంగా అమ్మవారి కంకణాలు ధరించి, ఎరుపు రంగు కండువాలను వేసుకొని ఒంటిపుట భోజనం చేస్తూ నేలపై పడుకోవడం జరుగుతుందని దీక్ష దారుడు భరత్ గౌడ్ తెలిపారు. తొమ్మిది రోజులపాటు నియమనిష్టలతో అమ్మవారి పూజా కార్యక్రమాలు, కైంకర్యాలలో పాల్గొని పదవరోజు దీక్ష విరమణ చేయడం జరుగుతుందని తెలిపారు. హైందవ జాతి మేలుకొలుపు లో భాగంగా గత సంవత్సరం నుండి దుర్గ మాత దీక్షలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. మండల పరిధిలోని అనేక గ్రామాలలో యువకులు దుర్గామాత దీక్షలు చేపట్టి పూజా కార్యక్రమాలను దిగ్విజయంగా చేపడుతూన్నారు. దేవి నవరాత్రులు ఎంతో పవిత్రతో కూడుకున్నవని, ప్రతి ఒక్కరూ అమ్మవారి దీక్ష చేపట్టి మాత కృపకు పాత్రులు కావాలని, తద్వారా హైందవ జాతి రక్షణకు ముందడుగు వేయాలని అన్నారు. దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు అమ్మవారు గాయత్రి దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. తొమ్మిది రోజులపాటు నవరాత్రుల సందర్భంగా భక్తులు అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

## పిడిఎస్ బియ్యం అక్రమ రవాణకు సహకరించిన కానిస్టేబుల్ సస్పెండ్ : జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు

**ఐజ మేజర్ న్యూస్ :** జోగుళాంబ గద్వాల్ జిల్లా ఐజ పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న పీసీ: 2258, ఆర్ . కృష్ణయ్య బాధ్యతా రహితంగా వ్యవహరిస్తూ పిడిఎస్ బియ్యం అక్రమంగా రవాణా చేసే వారికి సహకరిస్తున్నారన్న సమాచారం మేరకు విచారణ చేపట్టగా అట్టి విషయం ఋజువైనందున పై చర్య టిఎస్ సిఎస్ ( సీసీ %డ% ఏ ) రూల్స్ ప్రకారం నిబంధనలకు విరుద్ధంగా ఉన్నందున శాఖపరమైన క్రమశిక్షణ చర్యల్లో భాగంగా పోలీసు కానిస్టేబుల్ కృష్ణయ్య ను జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు సస్పెండ్ చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. పోలీసు అధికారుల పనితీరును, సమాజంలో వారి ప్రవర్తనను పోలీస్ శాఖ నిశితంగా పరిశీలిస్తుందని, పోలీస్ శాఖలో పనిచేస్తూ ఇలాంటి చర్యలను ఎవరు చేసినా ఉపేక్షించేది లేదని జిల్లా ఎస్పీ తెలియజేశారు.

## ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేను త్వరగా పూర్తి చేయండి: కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అంజనగిరి గ్రామంలో జరుగుతున్న ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేను గౌరవ కలెక్టర్ ఆదర్శ్ సురభి మరియు గౌరవ అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ గారు పరిశీలించారు. సర్వే ఎలా చేస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు సర్వేని త్వరగా కంప్లీట్ చేయమని ఎంపీడీవో రాఘవకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హరిత మరియు టీం సభ్యులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం : మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండల పరిధిలోని జిల్లెల్ల గ్రామానికి చెందిన ఎముక చెన్నయ్య శుక్రవారం అకస్మాత్తుగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు, అనంతరం కుటుంబ సభ్యులకు మూడు వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు, కాంగ్రెస్ పార్టీ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు, ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మెన్ కొమ్మ గోని రవి గౌడ్, సత్యనారాయణ గౌడ్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షుడు మహేందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎముక రవి, గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీహరి,నాయకులు డొక్కా జంగయ్య, నాప మల్లయ్య, నాప బీరయ్య, పెరుమళ్ళ శ్రీశైలం,ఎముక మహేష్, తాడేం జంగయ్య, తాడెం ఆంజనేయులు, వెంకటయ్య గౌడ్, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## రాజాపూర్‌లో తిరుమల ఫుట్ వేర్ ప్రారంభం



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** యువత తాము ఎంచుకున్న రంగంలో స్వశక్తితో ఎదుగుతూ స్వరాజంలో రాణించాలని మండల కేంద్రానికి చెందిన పలువురు నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం రాజాపూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఎదురుగా మండల కేంద్రానికి చెందిన నరేష్ నూతనంగా నెలకొల్పిన తిరుమల ఫుట్ వేర్ షాప్ ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ యువత ఎంచుకున్న రంగంలో రాణించినప్పుడే ఆర్థికంగా అభివృద్ధి చెందుతారన్నారు. అంతకుముందు నూతన షాపును ప్రారంభించేందుకు విచ్చేసిన పలు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలను, మండల కేంద్రానికి చెందిన పలువురు యువకులను ఫుట్ వేర్ యజమాని నరేష్ శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## దేవరకద్ర గ్రంథాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన గ్రంథాలయ చైర్మన్ రియాజ్



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల కేంద్రంలోని శుక్రవారం నాడు గ్రంథాలయ చైర్మన్ ఎండి రియాజ్ ఆకస్మికంగా దేవరకద్ర గ్రంథాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు అనంతరం గ్రంథాల యజమాని స్థానికులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## అక్షయ రెస్టారెంట్ ఆరవ వార్షికోత్సవ వేడుకలు



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలోని పానగల్ రోడ్డులో గల అక్షయ రెస్టారెంట్‌కు శుక్రవారం ఉదయం నుండే భోజన ప్రియులు పోటెత్తారు... శుచికి . శుభ్రతకు మారుపేరైన అక్షయ రెస్టారెంట్ 6 వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం రెస్టారెంట్లో ఘనంగా నిర్వహించారు.. వార్షికోత్సవం పురస్కరించుకొని హోటల్ యజమాన్యం 100 రూపాయలకే చికెన్ బిర్యాని ఆఫర్ ప్రకటించడం తో బిర్యాని ప్రియులు పెద్ద ఎత్తున వచ్చి క్యూలైన్లో వేచి ఉండి మరి బిర్యాని ఆఫర్ ను సద్వినియోగం చేస్తున్నారు.. గత ఆరు సంవత్సరాల పాటు భోజన ప్రియులకు జిల్లా కేంద్రంలో నాణ్యతతో కూడిన వివిధ రకాల ఇండియన్ చైనీస్ వంటల ను అందుబాటులోకి తెచ్చింది.అనతి కాలంలోనే రెస్టారెంట్ ను ఆదరించి ముందుకు నడిపిస్తున్న కస్టమర్ దేవుళ్లకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు అక్షయ రెస్టారెంట్ యజమాని వాసు తెలిపారు శుక్రవారం ఒకేరోజు దాదాపు 2000 బిరియాని పార్సిల్స్ సేల్ అయినట్లు వాసు తెలిపారు

## పార్టీ కార్యదర్శి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి



**దామరగిద్ద మేజర్‌న్యూస్:** మండలంలోని వత్తుగుండ్ల గ్రామంలో బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గజలప్ప తల్లి రెండు రోజుల క్రితం మరణించారు శుక్రవారం నారాయణ పేట్ మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి అట్టి కార్యకర్త కుటుంబానికి వెళ్ళి తల్లి చిత్రపటనికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమములో మండల సీనియర్ నాయకులు భీమయ్య గౌడ్ మాజీ ఎంపిపి బక్క నర్స ప్ప మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి శే ర్న పల్లి రాములు క్యాథన్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ నారాయణ గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు శ్రీధర్ మాల హన్మంతు ,నారాయణ గౌడ్ యువ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా బీసీ సేన ప్రధాన కార్యదర్శి కి సన్మానం



**కృష్ణ మేజర్ న్యూస్** ఇటీవల జరిగిన బీసీ సేన సంఘం ఎన్నికల్లో జిల్లా ప్రధాన కార్యదర్శి గా ముడుమాల్ గ్రామానికి చెందిన వాకిటి భీమశంకర్‌ను నియమించడంతో శుక్రవారం మండల కేంద్రంలోని క్షీరలింగే శ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో బీసీ సేన మండల అధ్యక్షులు భీమ్ అధ్వర్యంలో భీమశంకరను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. బీసీలందరూ ఐక్యమత్యంగా ఉంటేనే అభివృద్ధి సాధించవచ్చని, రాజ్యాధికారం దిశగా పోరు సాగించాలన్నారు. ఆనంతరం మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో బీసీ సేన జిల్లా అధ్యక్షులు శెలేటి వెంకటేష్, మాగనూరు మండల అధ్యక్షులు అంజప్ప , మహేష్, మహాదేవప్ప, షారుక్ ,వెంకటేష్ పాల్గొన్నారు.

## 2వ రోజు కొనసాగిన న్యాయవాదుల విధుల బహిష్కరణ



**పాలమూరు మేజర్ న్యూస్:** న్యాయవాదులపై దాడులు ఆపాలని, న్యాయవాదులకు రక్షణ చట్టం తీసుకురావాలని డాడీకి పాల్పడ్డ పోలీస్ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ మహబూబ్నగర్ జిల్లా న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించి శుక్రవారం జిల్లా కోర్టు ఎదురుగా నిరసన తెలిపారు. జిల్లా న్యాయవాదుల సంఘం జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ సిటీ సివిల్ కోర్టు న్యాయవాది అబ్దుల్ హాలీం పై మాదన్న పేట పోలీసులు విచక్షణ రహితంగా దాడి చేయడం సరైనది కాదన్నారు .విధి నిర్వహణలో భాగంగా మాదన్నపేట పోలీస్ స్టేషన్కు వెళ్లినటువంటి మహమ్మద్ అబ్దుల్ కలీం న్యాయవాదిపై పోలీసులు దూషించి, రోడ్డుపై కొట్టుకుంటూ తీసుకు వెళ్లడం దుర్మార్గమ న్నారు. న్యాయవాదుల సమస్యల విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లే వరకు నిరసన కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రామ్నాథ్ గౌడ్, సీనియర్ న్యాయవాదులు వెంకటేష్, రవికుమార్ యాదవ్, మహిళా న్యాయవాది ఉమామహేశ్వరి, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

## అజ్జకోల్లులో గ్యాస్ సబ్సిడీ పత్రాలు అందజేత



**మదనాపురం మేజర్ న్యూస్:** మదనాపురం మండలంలోని అజ్జకొల్లు గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం మహాలక్ష్మిపథకంలో భాగంగా రూపాయలు ఐదువందలకే (500),గ్యాస్ సిలిండర్ ఇచ్చే, కార్యక్రమాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందే మహిళా సాధికారత లో భాగంగా కట్టెల పొయ్యితో వారు ఇబ్బందులు పడకుండా రూ.500లకే గ్యాస్ సిలిండర్ను అందుబాటులోకి తెచ్చినట్టు ప్రభుత్వం ఇది వరకే ప్రకటించింది ప్రజాపాలన కార్యక్రమంలో సబ్సిడీ సిలిండర్ కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులకు సబ్సిడీ పత్రాలు, అజ్జకొల్లు గ్రామ కాంగ్రెస్ నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో మదనాపురం మార్కెట్ యార్డ్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, మాజీ సర్పంచ్ వాకిటి సత్యం, నాయకులు కుర్వ నరసింహులు,, రాములు గౌడ్, కృష్ణ వర్ధన్ రెడ్డి, గొల్ల శ్రీనివాసులు ,రాజిరెడ్డి , సాయిబాబా ,పర్శరామ్ రెడ్డి ,తోకల రవి,జూరాల రాములు, బ్రహ్మయ్య చారి సురేందర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, జి కృష్ణయ్య గ్రామపెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలు



**కోస్గి మేజర్ న్యూస్:** స్కూల్ గేమ్ ఫెడరేషన్ లో భాగంగా కొనసాగుతున్న రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలు రెండో రోజు ఉత్కంఠగా కొనసాగాయి. శుక్రవారం కోస్గి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో కొనసాగుతున్న పోటీలలో పలు జిల్లాలకు చెందిన బాల బాలికల జట్లు మధ్య ఉత్కంఠ పోరు కొనసాగింది. లీగ్ పద్ధతిలో జరిగిన పోటీలలో బాలికల విభాగంలో కరీంనగర్, అదిలాబాద్ జట్లు ఫైనల్ కు చేరుకున్నాట్లు ఫిజికల్ డైరెక్టర్ నరసింహ, జిల్లా హ్యాండ్ బాల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ హమీద్ హుస్సేన్, బాలరాజు, తదితరులున్నారు.

## సీసీ కుంట తహసీల్దార్ ఎల్లయ్యకు సన్మానం



**చిన్నచింతకుంట మేజర్ న్యూస్ :** మండలకేంద్రములోనీ తహసిల్దార్ కార్యాలయంలో నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన ఎల్లయ్య ను శుక్రవారం దేవరకద్ర నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్ నెల్లికొండి, గ్రామ మాజీ సర్పంచ్ వెంకటేష్ మండల కాంగ్రెస్ నాయకులు వట్టెం శివకుమార్ శివకుమార్, బాలవర్ధన్ ఎస్ శేఖర్ శాలువాతో ఘనంగా సన్మానించి స్వాగత శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత తహసీల్దార్‌కు ఏ విధంగా సహకరించామో మీకు కూడా అదేవిధంగా ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అన్ని గ్రామాల నాయకుల ప్రజల సహకారముంటుందని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.అశోక్,ఎస్.జయరాజ్,ఎస్ ఆర్ శాంసన్ దామోదర్ ఎస్ కృపాకర్ గౌస్,మోషే మైనార్టీ నాయకులు అజీమ్, సికందర్, వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో డీజే వినియోగం నిషేధం : కలెక్టర్, ఎస్పీ

**వనపర్తి క్రైమ్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వనపర్తి జిల్లా పరిధిలో మతపరమైన ఊరేగింపుల్లో డీజే సౌండ్ సిస్టమ్ వినియోగంపై నిషేధం విధిస్తూ జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఐఎఎస్, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. నిషేధ ఉత్తర్వులను ఎవరైనా అతిక్రమిస్తే ఐదేళ్లు జైలు శిక్ష, రూ. లక్ష జరిమానా ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ ఉత్తర్వులు పూర్తి స్థాయిలో అమలు చేయాలని వనపర్తి జిల్లా పరిధిలోని అన్ని శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్టు పేర్కొన్నారు. ప్రజలకు, విధుల్లో ఉండే అధికారులకు కలుగుతున్న ఇబ్బందులు, తలెత్తున్న సమస్యలను విశ్లేషించి అందరీ అభిప్రాయాలను తీసుకున్న తర్వాత ఈ నిషేధాన్ని అమలు చేస్తున్నట్లు కలెక్టర్ ,ఎస్పీ వివరించారు.

## జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ రాష్ట్ర కార్యదర్శిగా శివప్రసాద్



**పాలమూరు మేజర్ న్యూస్ :** జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా టంకరి శివప్రసాద్ యాదవ్ నియామకం అయ్యారు. పలు సామాజిక కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు చేపడుతూ అందరి మందనలు పొందుతున్న మహబూబ్‌నగర్ జిల్లా రామచంద్రపూర్ గ్రామానికి చెందిన "టంకరి శివప్రసాద్ యాదవ్ జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ కార్యదర్శిగా నీ నామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఆ సంస్థ జాతీయ చైర్మన్ ఎం.పి.ఎల్.నాగేశ్వరావు నియామక పత్రాన్ని శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా టంకరి శివప్రసాద్ యాదవ్" సూర్య దినపత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ అన్ని రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిలో "జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్" సంస్థను బలోపేతం చేస్తామని, వినియోగదారుల చట్టం పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. ఎలాంటి కొనుగోలు లావాదేవీలు చేసినప్పుడల్లా వినియోగదారులు బిల్లులు తప్పనిసరిగా తీసుకోవాలని కోరారు. వాలిటిడి, వారంటీ, గ్యారెంటీ ద్వారా లబ్ధి పొందాలనుకునే వారు ఇన్ వాయిస్, ఇతర బిల్లులను చూపించాల్సి ఉంటుందన్నారు. కొనుగోలు చేసిన వస్తు సేవల్లో లోపాలు ఉన్నప్పుడు పరిహారాన్ని కోరే అవకాశం వినియోగదారులకు ఉంటుందని చెప్పారు

## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు:ఎస్ఐ విక్రమ్

**నవాబ్ పేట మేజర్ న్యూస్:** అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేసే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని నవాబుపేట్ ఎస్ఐ విక్రమ్ హెచ్చరించారు శుక్రవారం ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని ఏ గ్రామంలో అయినా నిబంధనలు ఉల్లంఘించి ఇసుకను తరలిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఇసుకను అక్రమంగా తరలిస్తే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని మండల ప్రజలను కోరారు.

## ఆర్థిక సహాయం అందజేత : బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చ అధికార ప్రతినిధి తిరుమల లావణ్య



**చారకొండ, మేజర్‌న్యూస్:** మండల కేంద్రానికి చెందిన మారుపాకుల రాజుగౌడ్ ఇటివల ఆనారోగ్యానికి గురయ్యాడు. ఈవిషయం తెలుసుకొన్న బీజేపీ రాష్ట్ర మహిళా మోర్య అధికార ప్రతినిధి తిరుమల లావణ్య శుక్రవారం మారుపాకుల రాజుగౌడ్ను పరామర్శించి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకొన్నారు. శివకుమార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లావణ్య రాజుగౌడ్కు ఆర్థిక సహాయం రూ.10 వేలు అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజుగౌడ్కు వైద్య సహాకారం కల్పిస్తానని కుటుంబ సభ్యులకు హామి ఇచ్చారు. కార్యక్రమంలో హిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ పాట్లు పరిశీలించిన ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్



**చారకొండ, మేజర్‌న్యూస్:** మండలంలోని సిర్సనగండ్ల పంచాయతీలోని అయోధ్య నగర్ (గుట్ట) సమీపంలోని ప్లాట్లను ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్ పరిశీలించారు. ఈసందర్భంగా ఎంపీడీవో ఇసాక్ హుసేన్ మాట్లాడుతూ 2020లో ఎల్ఆర్ఎస్ ద్వారా దరఖాస్తు చేసుకొన్న సంబంధిత ప్లాట్లను యాప్ ద్వారా పరిశీలించడం జరిగిందని అన్నారు. పారదర్శకంగా ఉన్న ప్లాట్ల డ్యాక్యుమెంట్ పత్రాలను ఆన్లైన్లో నమోదు చేస్తున్నట్లు ఎంపీడీవో ఇసాకాహుసేన్ తెలిపారు. కార్యక్రమంలో ఆర్వ భరత్, పంచాయతీ కార్యదర్శి సురేంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్‌న్యూస్:** గోపాలపేట మండలం తాడిపర్తి గ్రామానికి చెందిన జాజాల సాయిలు (60) అనారోగ్యంతో మృతి చెందడంతో ఎమ్మెల్యే 5000 రూపాయలు పంపించగా నాయకులు ఆ కుటుంబానికి అందజేశారు మృతి చెందిన విషయాన్ని మాజీ సర్పంచ్ లోకా రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలా రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మానవతా దృక్పథంతో రూపాయలు పంపించగా అందజేశారు ఈ కార్యక్రమంలో ఉప్పరి శంకరయ్య అంకుల్ నరసింహ కాటమోని శ్రీనివాస్ గౌడ్ బింగి ఎల్లయ్య చింతల వెంకటయ్య ముందేకోటి చంద్రయ్య నాగ శేషు దేశి రామచంద్రయ్య తాతలు ఉన్నారు

## శాంతి భద్రతల పరిరక్షణలో ఉత్తమ సేవలకు ఎస్ఐ జగన్మోహన్ కు బంగారు పతకం



**లింగాల,మేజర్ న్యూస్:** శాంతిభద్రతల పరిరక్షణ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న లింగాల ఎస్సై జగన్మోహన్ ఉత్తమ పోలీస్ సేవలకు గాను గోల్డ్ మెడల్ తో పాటు మరో పతకాన్ని సాధించారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఐదు జిల్లాల కలిపి ఏర్పడిన జోగులాంబ ఏడవ జోన్ పరిధిలో జరిగిన పోలీసు మీట్‌లో లింగాల ఎస్సై జగన్మోహన్ కనబరిచిన ప్రతిభకు రెండు పతకాలు లభించాయి. కేసుల విచారణలో బంగారు పతకం సాధించారు. అదేవిధంగా నేర స్థలంలో వస్తువుల సేకరణ విషయంలో బ్రంజ్ మెడల్ లభించింది.

## ఎస్సై, కానిస్టేబుల్‌కు బంగారుపతకాలు



**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో జిల్లా పోలీస్ కార్యాలయం పరేడ్ మైదానంలో రెండు రోజుల నుంచి నిర్వహిస్తున్న జోగులాంబ జోనల్ పోలీస్ డ్యూటీ మీట్ వనపర్తి జిల్లా ఏహెచ్‌టియు ఎస్సై ఎండి, అంజద్ కు శాస్త్రీయ పరిశోధన ప్రాక్టీస్ లో బంగారు పతకం వరించింది. అదేవిధంగా వనపర్తి జిల్లా వనపర్తి పట్టణ పోలీస్ స్టేషన్ కోర్టు కానిస్టేబుల్ రాజశేఖర్‌కు సన్నివేశ చిత్ర సంగ్రహణలో బంగారు పతకం సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. శుక్రవారం రోజు మహబూబ్ నగర్ జిల్లా పోలీస్ మైదానంలో బంగారు పథకాలు సాధించిన వీరిద్దరికీ జోగులంబ జోన్ డిఐజి ఎల్ఎస్ చౌహన్ ఐపీఎస్ పథకాలను అందజేశారు. పథకాలు సాధించిన ఎస్సై ఎండి ,అంజద్ , కానిస్టేబుల్, రాజశేఖర్ లను జిల్లాలోని పోలీస్ లు ఆదర్శంగా తీసుకోవాలని ఆయన కోరారు.

# పట్టుబడిన నకిలీ నక్సలైట్



- నేను నక్సలైట్‌ను... రూ 50 లక్షల ఇవ్వాలి..
- వనపర్తి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శేఖర్ రెడ్డికి నకిలీ నక్సలైట్ బెదిరింపు కాల్స్
- రివాల్వర్‌తో చిన్న చిన్న సెటిల్మెంట్లు - కరీంనగర్, సుల్తానాబాద్, మిర్యాలగూడ రైస్ మిల్లర్ల దగ్గర అక్రమ వసూళ్లు
- రాజన్న సిరిసిల్ల జిల్లా మామిడిపల్లికి చెందిన సుదర్శన్ రెడ్డి అలియాస్ ప్రమోద్ రెడ్డిగా గుర్తింపు
- విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** దురాశ దుఃఖానికి చేటు అన్నట్లు కష్టపడకుండా డబ్బులు సంపాదించాలన్న దుర్బుద్ధితో నక్సలైట్ అవతారమెత్తి అమాయకులను బెదిరించి పోలీసులకు పట్టుబడిన సంఘటన వనపర్తి జిల్లాలో వెలుగు చూసింది. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ రావుల. గిరిధర్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి సంఘటనకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా, కోనరావుపేట మండలం, మామిరెడ్డిపల్లి గ్రామనికి చెందిన తిప్పిరెడ్డి సుదర్శన్ రెడ్డి అలియాస్ ప్రమోద్ రెడ్డి అనే వ్యక్తి మాజీ నక్సలైట్ గా చెప్పుకొని సోలిపూర్ గ్రామానికి చెందిన తేనేటి శేఖర్ రెడ్డికి ఫోన్ చేసి రైస్ మిల్లు అసోసియేషన్ నుండి 50 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. నేను మాజీ నక్సలైట్ నని చెప్పి అడిగిన డబ్బులు వెంటనే ఇవ్వకుంటే మిమ్మల్ని చంపుతానని చెప్పి బెదిరించాడు. తేనేటి శేఖర్ రెడ్డి ఫిర్యాదు మేరకు ఖిల్లా ఘనపురం పోలీసులు కేసు నమోదు చేసి సుదర్శన్ రెడ్డి అనే వ్యక్తిని సాంకేతిక సహాయం, కేసు పరిశోధనలో భాగంగా నమ్మదగిన సమాచారం మేరకు నిందితుడి కోసం గాలిస్తుండగా ఖిల్లాఘణపురం బస్టాండ్ పరిసర ప్రాంతంలో అనుమానాస్పదంగా సంచరిస్తుండగా నిందితుడిని ఖిల్లాఘనపూర్ పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించారు. పోలీసు విచారణలో నిందితుడు తను చేసిన నేరం ఒప్పుకున్నాడు. గతంలో సుదర్శన్ రెడ్డి ఆత్మరక్షణ మేరకు గన్ లైసెన్స్ తీసుకొని అక్కడ నుండి హైదరాబాదులోని ముషీరాబాద్ 2000 సంవత్సరంలో వచ్చి చార్మినార్లో వెపన్ 3.2 రివాల్వర్ జర్మనీ కంపెనీకి చెందిన దానిని కొన్నాడు. ఇక్కడ ఒక సంవత్సరం నుండి హబ్బిగూడలో అపార్ట్మెంట్లో తన కుటుంబంతో కలిసి నివాసం ఉంటున్నాడు. తన దగ్గర ఉన్న రివాల్వర్ చూపించి చిన్న చిన్న సెటిల్మెంట్లు చేసేవాడు. ఆ డబ్బుతో రియల్ ఎస్టేట్ రంగంలో కన్స్ట్రక్షన్స్ వర్క్ ప్రారంభించాడు. 2015 నుంచి అతనికి వ్యాపారంలో అప్పులు కావడంతో ఎలాగైనా ఆర్థికంగా ఎదగాలని చేసిన అప్పులను తీర్చాలనే ఉద్దేశంతో తన దగ్గర ఉన్న రివాల్వర్ చూపించి బెదిరించి 15 లక్షల ఇవ్వాలని పెద్దపల్లిలోని ఒక రైసుమిల్ ఓనర్ను బెదిరించి డబ్బులు తీసుకున్నాడు. ఆ తర్వాత అదే విధంగా మరి కొందరిని బెదిరించి ఎక్కువ డబ్బులు సంపాదించడంతో సుల్తానాబాద్, కరీంనగర్, సుబేదారి, మిర్యాలగూడ, వంటి ఏరియాలలో కూడా కొంతమందిని డబ్బులు ఇవ్వాలని బెదిరించినాడు. ఆ ఏరియాలకు సంబంధించిన పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు కావడంతో అరెస్టయ్యి జైలు పాలయ్యాడు. అదేవిధంగా జస్ట్ డయల్ ఆప్ అనే వారికి ఫోన్ చేసి వనపర్తి జిల్లాలోని కొంతమంది రైసుమిల్ యాజమానుల నంబర్లు ఇవ్వాలని కోరగా కొందరి నెంబర్లు వారు ఇచ్చారు. అదేరోజు రాత్రి అందాజ 10 గంటల సమయంలో ఆ నెంబర్లలో ఒకటైన శేఖర్ రెడ్డి నెంబర్ కు ఫోన్ చేసి తాను నక్సలైట్ను అని రైస్ మిల్లర్ అసోసియేషన్ నుంచి 50 లక్షలు ఇవ్వాలని లేకపోతే చంపుతానని ఈ విషయం ఎవరికైన చెప్పుతే చంపుతానని బెదిరించాడు. తేదీ :02-10-2024 నాడు ఉదయం 9 గంటల సమయంలో బోడుప్పల్ లోని మనీ ట్రాన్స్ఫర్ దగ్గరికి వెళ్లి తెలిసినవారు డబ్బులు వేస్తారు. నీ ఫోన్ పే నెంబరు ఇవ్వమని అడిగి తీసుకొని శేఖర్ రెడ్డి కి ఫోన్ చేసి అత్యవసరంగా 8 వేల రూపాయలు ఫోను పే చేయమని ఫోన్ నెంబర్ ఇచ్చాడు దీంతో అతను భయపడి ఫోన్ పే చేసినాడు. ఆ తర్వాత కూడా ఇంకా డబ్బులు కావాలని శేఖర్ రెడ్డి కి ఫోన్ చేసి మళ్ళీ మళ్ళీ బెదిరించి లేకపోతే మీ ఫ్యామిలీని చంపుతానని బెదిరించాడు ఖిల్లాఘనపూర్ ఎస్సై నిందితుడిపై నిఘా పెట్టి చాకచక్యంగా అదుపులోకి తీసుకొని విచారించగా నిజాలను ఒప్పుకున్నాడని జిల్లా ఎస్పీ తెలిపారు. ఇలాంటి చర్యలకు ఎవరైనా పాలు పడితే అలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. ఈ కేసును తొందరగా చేదించిన కొత్తకోట సీఐ, రాంబాబు, ఖిల్లా ఘనపూర్ ఎస్సై, సురేష్ పోలీస్ కానిస్టేబుళ్లు, లింగం రాజులను జిల్లా ఎస్పీ అభినందించారు.

## ఉత్సాహపరితంగా ముగిసిన పోలీస్ డ్యూటీ మీట్



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** జోగులాంబ జోనల్ పోలీస్ డ్యూటీ మీట్ 2024 జిల్లా పోలీస్ కవాత్ మైదానం నందు ముగింపు కార్యక్రమం అత్యంత ఉత్సాహపరితంగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జోగులాంబ జోన్ – 7 డిఐజి ఎల్ ఎస్ చౌహన్ ఐపీఎస్ ఈ మీట్‌లో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా వివిధ విభాగాలకు చెందిన పోలీసు అధికారులు, సిబ్బంది తమ తమ ప్రత్యేక పోలీసు విధుల నైపుణ్యాలను ప్రదర్శించారు. ఈ మీట్‌లో వివిధ కేటగిరీలలో ఉన్న పోటీలు నిర్వహించబడినాయి అందులో ముఖ్యంగా 1.సైంటిఫిక్ అయిడ్స్ టూ ఇన్వెస్టిగేషన్ ఈవెంట్‌లో ఫారెన్సిక్ సైన్స్, క్రైమ్ ఇన్వెస్టిగేషన్, క్రిమినల్ లా, వ్రాత పరీక్ష, ఓరల్ టెస్ట్, లిఫ్టింగ్ అండ్ ప్యాకింగ్ ఆఫ్ఎక్స్ బిట్స్ ప్రాక్టికల్ టెస్ట్, ఫింగర్ ప్రింట్ సైన్స్ ప్రాక్టికల్ అండ్ ఓరల్ టెస్ట్, క్రైమ్ సీన్ ఫోటోగ్రఫీ ప్రాక్టికల్, పోలీస్ పోర్ట్రైట్ ప్రాక్టికల్ అండ్ రిటన్ టెస్ట్, అబ్రేవేషన్ టెస్ట్ ప్రాక్టికల్ అండ్ రిటన్ టెస్ట్ 2.యాంటి సబొటేజ్ చెక్ ఈవెంట్ లో వెహికల్ సెర్చ్, గ్రౌండ్ సర్చ్, రూమ్ సెర్చ్, యాక్సిస్ కంట్రోల్, 3. కంప్యూటర్ అవేర్నెస్ కాంపిటీషన్ ఈవెంట్ లో కంప్యూటర్ అవేర్నెస్ ఆఫీస్ ఆటోమేషన్, ప్రోగ్రామింగ్ ఎబిలిటీ, 4. డాగ్ స్క్వాడ్ కాంపిటీషన్ ఈవెంట్ లో ట్రాకింగ్, ఎక్స్ప్లోజివ్, నార్కోటిక్స్, సెర్చ్ మరియు పోలీస్ ఫోటోగ్రఫీ కాంపిటీషన్, పోలీస్ వీడియోగ్రఫీ కాంపిటీషన్ ఈవెంట్స్ నిర్వహించడం జరుగుతుంది. గెలుపొందిన వారిని స్టేట్ మీట్‌లో ప్రతిభ కనబరిచిన వారు నేషనల్ మీట్ కి పంపడం జరుగుతుంది అని అన్నారు. ఇక్కడ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన వారికి మెడల్స్, ట్రోఫీలు మరియు ప్రశంసాపత్రాలు అందజేశారు. డ్యూటీ మీట్లో మహబూబ్‌నగర్ జిల్లా అత్యంత ఉత్తమ ప్రతిభ కనబరిచి ఓవరాల్ ఛాంపియన్షిప్ దక్కించుకున్నది. ఈకార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి జానకి, నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్, వనపర్తి జిల్లా ఎస్పీ గిరిధర్ ఐపీఎస్, గద్వాల జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఐపిఎస్, అదనపు ఎస్పీ రాములు, ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, అదనపు ఎస్పీ నాగర్ కర్నూల్ రామేశ్వర్, అదనపు ఎస్పీ వనపర్తి రామ్ దాస్ తేజ, ఏఆర్ అదనపు ఎస్పీ నారాయణపేట రియాజ్ ఉల్ హక్, డిఎస్పి టౌన్ వెంకటేశ్వర్లు, డి.ఎస్.పి డిసిఆర్బి రమణారెడ్డి, డి.ఎస్.పి వర్టికల్ సుదర్శన్, డి.ఎస్.పి డి.టి.సి నరసింహులు, డీఎస్పీ గద్వాల్ నరేందర్ రావు, ఏఆర్ డి.ఎస్.పి శ్రీనివాసులు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ డ్యూటీ మీట్‌లో పేట జిల్లా పోలీసులకు రెండవ స్థానం



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ హెడ్ క్యాటర్స్‌లో జోగులాంబ జోన్–7 జోనల్ పోలీస్ డ్యూటీ మీట్ –2024 లో భాగంగా ఉమ్మడి మహబూబ్ నగర్ నుంచి పోలీస్ అధికారులు సిబ్బంది వివిధ విభాగాల్లో పోటీ పడగా అందులో నారాయణపేట జిల్లాకు ఓరల్ గా రెండవ స్థానం రావడం జరిగింది. డ్యూటీ మీటిలో పాల్గొన్న పోలీస్ అధికారులను సిబ్బందిని అభినందించి రాష్ట్రస్థాయిలో కూడా పాల్గొని మరిన్ని పథకాలు తీసుకురావాలని సూచించారు. యాంటీ విధ్వంస తనిఖీ బృందం ఓవరల్ కాంస్య పతకం రూమ్ సెర్చ్ గోల్డ్ మెడల్ చంద్రశేఖర్ గౌడ్ పిసి ఎ. ఆంజనేయులు, పిసి గ్రౌండ్ సెర్చ్ కాంస్య పతకం, చంద్రశేఖర్ గౌడ్, పిసి ఎ. ఆంజనేయులు, పిసి వాహన శోధన బంగారు పతకం చంద్రశేఖర్ గౌడ్, పిసి ఎ.ఆంజనేయులు, పిసి యాక్సెస్ కంట్రోల్ గోల్డ్ మెడల్ కె. రేవంత్, పిసి కె. ఆంజనేయులు, పిసి మెడికల్ లీగల్ ఓరల్ టెస్ట్ లో ఎస్ఐ రమేష్ ధన్వాడ ఎస్సై బ్రౌన్ మెడల్ ఫోరెన్సిక్ సైన్స్ రిటన్ టెస్టో బ్రౌన్ మెడల్ ఎస్ఐ రమేష్ ధన్వాడ పిఎస్ డాగ్స్ స్కడ్ లో రవిబిరుద్ర –గోల్డ్ ట్రాకర్ పరమేష్‌బివిక్కీ–సిల్వర్ నార్కోటిక్ వీడియోగ్రఫీలో సి వెంకట రాములు పిఆర్ఓ బ్రౌన్ మెడల్ డ్యూటీ మీట్‌లో జిల్లా 04 గోద మోడల్స్, 02 సిల్వర్ మెడల్స్, 06 బ్రౌన్ మెడల్స్ రావడం జరిగింది. నారాయణపేట నుండి నోడల్ అధికారి అదనపు ఎస్పీ ఎండి రియాజ్‌ని పోలీస్ అధికారులు సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# శ్రీ కురుమూర్తి స్వామి ఆలయం నూతన పాలకమండలి ఏర్పాటు

**చిన్న చింతకుంట మేజర్ న్యూస్** ఉమ్మడి పాలమూరు జిల్లాలో పేరుగాంచిన దేవాలయాలలో ఒకటైన శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం నూతన పాలక వర్గం ఏర్పాటుకు ప్రభుత్వం సిఫార్సు మేరకు 14 మంది సభ్యులతో నూతన పాలకమండలి కమిటీ ఏర్పాటు చేస్తూ దేవాదాయశాఖ జీవో జారీ చేయడం జరిగింది నూతన పాలకవర్గం లో గౌని గోవర్ధన్ రెడ్డి .ఏ భారతి. ప్రభాకర్ రెడ్డి. శ్రీధర్ రెడ్డి. ఉంద్యాల శేఖర్. నాగరాజు. భాస్కరాచారి. బోయ కమలాకర్. రాఘవేంద్ర. గౌని రాము. వన్నాడ గోపాల్. చక్ర వర్ధన్ రెడ్డి. బాదం వెంకటేశ్వర్లు. ఏం రాములు కూడిన జాబితాను జాబితాను విడుదల చేశారు కౌకుంట్ల మండలం ముచ్చింతల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు గౌని గోవర్ధన్ రెడ్డి. కి శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం చైర్మన్ పదవి దక్కింది నూతన పాలకవర్గం ఏర్పాటు చేస్తూ దేవాదాయ ధర్మాదాయ శాఖ జీవో చేసిందని జారీ చేసిందని ఆలయ ఈవో మహేశ్వర్ రెడ్డి తెలిపారు.

***నూతన పాలకవర్గం సభ్యులకు ఎమ్మెల్యే జిఎంఆర్ సన్మానం..*** చిన్న చింతకుంట మండలంలోని ధమగ్నాపూర్ గ్రామంలోని ఎమ్మెల్యే స్వగృహంలో శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం నూతన పాలకవర్గం సభ్యులను దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి. శాలువాతో శాలువాతో శాలువాతో సత్కరించారు దేవస్థానం నూతన చైర్మన్ పాలక వర్గం సభ్యులు గా ఎంపిక చేసినందుకుగాను ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు నూతనంగా ఎంపికైన పాలకమండలి సభ్యులు ఆధ్యాత్మిక చింతనతో పని చేయాలని శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం ప్రతిష్టకు భంగం కలిగించకుండా పనిచేయాలని పాలకమండలి సభ్యులకు ఎమ్మెల్యే సూచించారు.

## సూర్య ప్రకాష్ రావును సన్మానించిన ఉప్పల



**కల్వకుర్తి మేజర్ న్యూస్:** కల్వకుర్తి సూర్యలత స్పిన్నింగ్ మిల్లు కార్మిక ఎన్నికల్లో కార్మిక సంఘం అధ్యక్షుడిగా ఇటీవల ఘన విజయం సాధించిన సూర్య ప్రకాష్ రావును కల్వకుర్తి లోని ఆయన నివాసంలో శుక్రవారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ పూలమాల శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటేశ్ అన్న సైన్యం, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొమ్ము శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు ధారమోని గణేష్, యూత్ వింగ్ అధ్యక్షుడు వట్టేపు కిషోర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు భగత్ సింగ్, బిఆర్ఎస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, బిఆర్ఎస్వి కల్వకుర్తి ఉపాధ్యక్షుడు నాగరాజు, అల్లుడు కృష్ణ ,శ్రీశైలం యాదవ్ తదిరులు ఉన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ప్రపంచ వన్యప్రాణి సంరక్షణ దినోత్సవం వేడుకలు



**ధన్వాడ మేజర్ న్యూస్:** ప్రపంచ వన్యప్రాణి సంరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారుల ఆధ్వర్యంలో అడవుల మరియు వన్యాప్రానుల సంరక్షణ, వాటి ఆవశ్యకత గురించి అవగాహన కల్పించడం కొరకు ముందుగా నారాయణపేట ఎంఎల్ఏ పర్ణికారెడ్డి జెండా ఊపి ఈ కార్యక్రమాన్ని ప్రాంభించడం జరిగినది. అనంతరం ధన్వాడ పట్టణ పురవీడుల గుండా ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అబ్దుల్ ముజీబ్, డిప్యూటీ రేంజర్ ఆఫీసర్ పద్మారావు, వారి సిబ్బంది, కళాశాల యన్ఎస్ఎస్ ఆఫీసర్ శివకుమార్, జూనియర్ కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విధ్యార్థులు పాల్గొనడం జరిగినది.

## బాలసదన్‌ను తనిఖీ చేసిన జిల్లా న్యూస్పెక్షన్ కమిటీ



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అచ్చంపేట పట్టణంలోని బాలసాధన్ ను శుక్రవారం జిల్లా ఇన్స్పెక్షన్ కమిటీ సందర్శించింది. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ దేవ సహాయం బాల సదన్ ను తనిఖీ చేశారు. సౌకర్యాల గురించి పిల్లలతో ఆయన అడిగి తెలుసుకున్నారు. బాలసదన్ లో ఉన్న అన్నింటినీ దేవ సహాయం తనిఖీ చేశారు. పిల్లలతో సమావేశం ఏర్పాటు చేసి పిల్లల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పిల్లలకు నూతన దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక దీర్ఘకాలిక లక్ష్యాన్ని ఏర్పరచుకొని చదవాలని చదువుతోపాటు మానసిక ఉల్లాసానికి ఆటలు కూడా ఆడాలని విద్యార్థులకు మరియు డీసీపీ యువ సిబ్బంది మరియు మరియు డిసిపియు సిబ్బంది మరియుహితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట డిఐసి సభ్యులు శ్రీధర్, ప్రసన్న డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శ్రీశైలం గౌడ్, పి ఓ ఐ సి సుదర్శన్, డిసిపియు సిబ్బంది మధుబాబు, సంతోష్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీలో జిల్లా టాపర్‌ను సత్కరించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**మక్తల్ మేజర్ న్యూస్** తాజాగా విడుదలైన డీఎస్సీ ఫలితాల్లో పీఈటీ విభాగంలో జిల్లా మొదటి ర్యాంక్ సాధించిన కాచ్‌వార్‌వాసి విద్యాసాగర్ గౌడ్‌ను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటి వరకే గురుకుల పీఈటీ, గురుకుల పీడీగా ఇప్పటికే ఉద్యోగాలు సాధించగా తాజాగా డీఎస్సీలో పీఈటీగా మూడో ఉద్యోగం సాధించిన విద్యాసాగర్ ను ఆదర్శంగా తీసుకొని నియోజకవర్గ యువత ఉద్యోగాలు సాదించి మంచి భవిష్యత్ ను నిర్మించుకోవాలని ఆకాంక్షిచారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గణేష్ కుమార్, టౌన్ అధ్యక్షుడు బోయ రవికుమార్, మాగనూరు మండల అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, కాచ్ వార్ మధన్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, వెంకటేష్, విశ్వనాధ్, నగేష్, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల ఫలాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### - పార్టీ పటిష్టత కోసం సమన్వయంతో పని చేయాలి - డిసిసి అధ్యక్షులు,ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ



**లింగాల, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా పాలనలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలు ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు సమన్వయంతో కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అవుసలికుంట గ్రామంలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల, నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు పార్టీకి వెన్నెముక లాంటి వారని అన్నారు. గ్రామాలలో ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేసుకొని కార్యకర్తలు, నాయకులు పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అట్టడుగు స్థాయిలో ఉన్న బడుగులకు చేరేలా త్రికరణ శుద్ధిగా పనిచేసినప్పుడే కాంగ్రెస్ పార్టీ ప్రజల హృదయాలలో చిరస్థాయిగా ఉంటుందన్నారు.కార్యకర్తల కృషి ఫలితంగానే ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గి బ్రహ్మరథం పడుతూ రేవంత్ రెడ్డిని రాష్ట్ర ముఖ్యమంత్రిని అదేవిధంగా తనను ఎమ్మెల్యేగా చేశారని గుర్తు చేశారు.ప్రభుత్వం గ్రామాలలో మౌలిక, దీర్ఘకాలిక సదుపాయాల కల్పిస్తూ చిత్తశుద్ధితో పనిచేస్తున్నదని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో నెలకొన్న సమస్యలను పరిష్కారానికై కృషి చేస్తూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య కార్యకర్తలు వారధిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండతో అచ్చంపేట నియోజకవర్గం అభివృద్ధికి ఆహర్నిశలు కృషి చేస్తున్నానని అన్నారు. ప్రజల చెంతకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో భాగంగా అచ్చంపేటలోని వంద పడకల ఆసుపత్రిలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. మారుమూల గిరిజన ప్రాంతమైె లింగాల అభివృద్ధికి అధిక నిధులు వెచ్చించి అభివృద్ధికి కృషి చేస్తున్నానని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు ఏదో ఒక రూపంలో ప్రతి గడపకు అందుతున్నాయని అన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గలిపే లక్ష్యంగా కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పనిచేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు రంగినేని శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగేశ్వరరావు,మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇందిరమ్మ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముక్తార్ తదితరులు పాల్గొన్నారు.

## 30 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి రాండం బ్లడ్ షుగర్ పరీక్షలు నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** 30 సంవత్సరాల వయస్సు పైబడిన ప్రతి ఒక్కరికీ ర్యాండం బ్లడ్ షుగర్ పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం ఉదయం అప్పాయపల్లి గ్రామంలో వైద్య ఆరోగ్య శాఖ ద్వారా పైలట్ ప్రాజెక్టుగా నిర్వహిస్తున్న డయాబెటిస్ వైద్య పరీక్షల ప్రక్రియను కలక్టర్ పరిశీలించారు. ప్రస్తుతం పైలెట్ ప్రాజెక్టుగా ఒకే గ్రామాన్ని తీసుకున్నప్పటికీ త్వరలో మరో వంద గ్రామాల్లో డయాబెటిస్ పరీక్షలు ప్రారంభించి డయాబెటిస్ సమస్య ఉన్న ప్రతి ఒక్కరికీ సరైన మందులు ఉచితంగా అందించాలని డిప్యూటీ డి.యం.అండ్ హెచ్ఓ సాయినాథ్ రెడ్డిని ఆదేశించారు. తినక ముందు ఒకసారి, తిన్న తర్వాత మరోసారి ర్యాండం గా రక్త పరీక్షలు నిర్వహించాలని అందువల్ల ఉదయాన్నే వైద్య పరీక్షలు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 30సంవత్సరాల వయస్సు దాటిన వారందరికీ డయాబెటిస్ పరీక్షలు నిర్వహించేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్న వనపర్తి మున్సిపాలిటీ 10వ వార్డు, అంజనగిరి గ్రామ పంచాయతీలలో సర్వే త్వరగా పూర్తి చేయాలని బృంద సభ్యులను ఆదేశించారు. ఉదయాన్నే అదనపు కలక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి ఇంటింటి సర్వేను పరిశీలించారు. ఏ ఒక్క ఇంటిని వదిలిపెట్టకుండా రెండు రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. అదనపు కలక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, మున్సిపల్ కమిషనర్ పూర్ణ చందర్, తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఎంపీడీఓ పి. రాఘవ, డిప్యూటీ వైద్య ఆరోగ్య అధికారి సాయినాథ్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ రాంచందర్ రావు, పరిమళ తదితరులు కలక్టర్ వెంట ఉన్నారు.

## ఎల్ఆర్ఎస్ దరఖాస్తు దారులు సంబంధిత అధికారులను కలవాలి

### - అదనపు కలెక్టర్ దేవ సహాయం



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 2020 సంవత్సరంలో నాగర్ కర్నూల్ జిల్లాలో భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి దాఖలైన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు చేసుకున్న వారందరూ తమతమ భూముల దస్తావేజులతో సంబంధిత మున్సిపల్ కమిషనర్ లేదా గ్రామపంచాయతీల కార్యదర్శులను సంప్రదించాలని నాగర్ కర్నూల్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కె దేవ సహాయం శుక్రవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను ప్రభుత్వం నియమించిన కమిటీ సభ్యులు క్షేత్రస్థాయిలో పర్యటించి, అన్ని దస్తావేజులు సరిగా ఉన్న వాటిని క్రమబద్ధీకరణ చేస్తున్నారని, దరఖాస్తు చేసుకున్న వారందరూ తమతమ పరిధిలోని మున్సిపల్, గ్రామపంచాయతీల అధికారులను కలసి పూర్తిస్థాయి దస్తావేజులను సమర్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఒక పత్రిక ప్రకటన ద్వారా కోరారు.

## ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి : కలెక్టర్



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** పైలెట్ ప్రాజెక్ట్‌గా చేపట్టిన ఇంటింటి సర్వేను తప్పిదాలు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. శుక్రవారం దేవరకద్ర నియోజకవర్గం భూత్పూర్ మున్సిపాలిటీ 9వవార్డులో, జడ్చర్ల నియోజకవర్గం జడ్చర్ల మున్సిపాలిటీ 24 వ వార్డులో, జడ్చర్ల మండలం ఆల్వాన్‌పల్లిలో జరుగుతున్న ఇంటింటి సర్వేను కలెక్టర్ పరిశీలించారు. ఫ్యామిలీ డేటా బెస్ ఆధారంగా అధికారులు నిర్వహిస్తున్న సర్వే తీరును కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి ఆయా కుటుంబ సభ్యుల వివరాలను సేకరించి, నమోదు కానీ పేర్లు నమోదు చేయాలని సూచించారు. ఎలాంటి తప్పిదాలకు అవకాశం లేకుండా అన్ని వివరాలను సక్రమంగా సేకరించాలని అన్నారు. నిర్ణీత సమయంలోపు పైలెట్ సర్వేను పూర్తి చేయాలని, ప్రతి ఇంటిని సందర్శిస్తూ ఏఒక్క కుటుంబం కూడా తప్పిపోకుండా డిజిటల్ సర్వే నిర్వహించాలని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మోహన్ రావు, మున్సిపల్ కమిషనర్‌లు, తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల, వడ్డేపల్లి, మానోపాడు
నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి, రూరల్, ఊట్కూర్, గుండుమాల్
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757